RNI NO : APTEL/2013/54450

నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com

# నగరనిజం

www.nagaranijam.com అక్షరనిజం నగరనిజం తెలుగు దిన పత్రిక

NN NEWS నగరనిజం

సంపుటి : 13 | సంచిక : 09 | రంగారెడ్డి | సంపాదకులు : ఏలె. పురుషోత్తం | 2 బుధవారం,ఏప్రిల్,2025 | పేజీలు : 4+ | ₹ 3

Published From Rangareddy,Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

## కంచ గచ్చిబౌలి భూములపై దుష్ప్రచారం చేస్తున్న కొందరు రాజకీయ పార్టీలు: మంత్రులు



హైదరాబాద్ / నగరనిజం : హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ (హెచ్‌సీయూ) భూముల విషయంలో ప్రభుత్వం ఏ ఇంచు భూమిని కూడా కబ్జా చేయలేదని మంత్రులు స్పష్టం చేశారు. కొన్ని రాజకీయ పార్టీలు అబద్ధాల మీదనే బతుకుతూ దుష్ప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు. ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లో అన్యాయంగా పోయిన భూములను న్యాయపరంగా తిరిగి తెచ్చుకుని ప్రజలకు ఆస్తిగా అందించామని తెలిపారు. అయితే, గత ప్రభుత్వ హయాంలో ఈ భూములను పట్టించుకోలేదని, ఇప్పుడు దుష్ప్రచారం చేయడం దారుణమని విమర్శించారు.

**ప్రభుత్వం చర్యలు**

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ, బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో ఈ భూముల గురించి పట్టించుకోలేదని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. గతంలో జరిగిన భూ కేటాయింపులు, కోర్టు కేసులను వివరించారు. 2004లో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి కేటాయించిన భూముల వివరాలను తెలియజేస్తూ, ప్రస్తుతం వివాదాస్పదంగా మారిన భూములు హెచ్‌సీయూకి సంబంధించినవి కావని స్పష్టం చేశారు.

**భూములను ప్రజలకు కాపాడిన ప్రభుత్వం**

ప్రభుత్వం ప్రజల సంపదను కాపాడేందుకు న్యాయపరమైన పోరాటం చేసి విజయం సాధించిందని మంత్రులు తెలిపారు. గత పాలకులు ఈ భూములను ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లోకి వెళ్లేలా చూస్తే, ప్రజా ప్రభుత్వం మాత్రం వాటిని తిరిగి స్వాధీనం చేసుకుని ఉద్యోగ అవకాశాల కల్పన కోసం టీజీఐఐసీకి అప్పగించిందని వివరించారు.

**ప్రతిపక్షాల విమర్శలపై మంత్రి పొంగులేటి స్పందన**

రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థుల ముసుగులో బీఆర్ఎస్ పార్టీ అనవసర రాద్ధాంతం చేస్తోందని విమర్శించారు. హైరైజ్ భవనాలకు అనుమతులు ఇచ్చేటప్పుడు పర్యావరణాన్ని పట్టించుకోని వారు ఇప్పుడు నిరాధార ఆరోపణలు చేస్తున్నారని చెప్పారు.

**ప్రభుత్వం స్పష్టమైన హెచ్చరిక**

మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు మాట్లాడుతూ, కంచ గచ్చిబౌలి భూములు పూర్తిగా ప్రభుత్వ ఆస్తి అని, దీనిపై ఎలాంటి రాజకీయాలు సహించబోమని స్పష్టం చేశారు. గత ప్రభుత్వంలో జరిగిన తప్పిదాలను సరిదిద్దేందుకు కృషి చేస్తున్నామని, ప్రభుత్వ పనులను అడ్డుకోవాలని చూస్తే సహించబోమని హెచ్చరించారు.

## విశ్వవిద్యాలయ భూమిలో ఒక్క అంగుళం కూడా తీసుకోం తెలంగాణ మంత్రి శ్రీధర్ బాబు



హైదరాబాద్ / నగరనిజం :హైదరాబాద్ గచ్చిబౌలి ప్రాంతంలోని 400 ఎకరాల భూ వివాదంపై తెలంగాణ మంత్రి శ్రీధర్ బాబు కీలక ప్రకటన చేశారు. హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయానికి చెందిన భూమిలో ప్రభుత్వానికి ఎలాంటి ఆసక్తి లేదని, ఒక్క అంగుళం కూడా తీసుకోబోమని స్పష్టం చేశారు. ఈ భూమిపై కొన్ని రాజకీయ పార్టీలు, వ్యక్తులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. విశ్వవిద్యాలయ భూమి పూర్తిగా దానికే చెందుతుందని, దీనిపై ఎటువంటి అనుమానాలు అవసరం లేదని స్పష్టమైన హామీ ఇచ్చారు. ప్రభుత్వ కార్యక్రమాలకు అడ్డుగా భూ వివాదం నిలిస్తే, కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ వివాదంపై ఇటీవల విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్, రిజిస్ట్రార్‌తో చర్చలు జరిగినట్లు మంత్రి తెలిపారు. గతంలో పెండింగులో ఉన్న సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని ప్రకటించారు. ఇదే సందర్భంలో గచ్చిబౌలి ప్రాంతంలోని రాక్ ఫార్మేషన్స్, మష్రూమ్ రాక్స్, పికాక్ లేక్ వంటి ప్రకృతి రమణీయతను కాపాడేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. విశ్వవిద్యాలయ పరిసరాల్లోని జీవ వైవిధ్యాన్ని సంరక్షించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని హామీ ఇచ్చారు. భూమి వ్యవహారం రాజకీయ దురుద్దేశాలతో ప్రాచుర్యం పొందుతున్నా, వాస్తవాలు తేలుస్తామని మంత్రి స్పష్టం చేశారు. అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మొద్దని కోరారు.

## హెచ్‌సీయూ భూముల విక్రయంపై విద్యార్థుల ఆందోళనలు



హైదరాబాద్ / నగరనిజం : హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ (హెచ్‌సీయూ) భూముల విక్రయానికి వ్యతిరేకంగా విద్యార్థులు, విద్యార్థి సంఘాలు తీవ్ర నిరసనలు వ్యక్తం చేస్తున్నాయి. గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూమిని కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టొద్దని డిమాండ్ చేస్తూ మంగళవారం విద్యార్థులు హెచ్‌సీయూ గేటు ఎదుట ఆందోళనకు దిగారు. విద్యార్థుల నిరసనకు మద్దతుగా బీజేపీ, బీజేవైఎం, ఏబీవీపీతో పాటు వామపక్ష నేతలు యూనివర్సిటీకి చేరుకున్నారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ యూనివర్సిటీలోకి ప్రవేశించేందుకు ప్రయత్నించగా, పోలీసులు వారిని అడ్డుకున్నారు. 50 మందికిపైగా విద్యార్థులను అరెస్ట్ చేసి, మాదాపూర్, కొల్లూరు, గచ్చిబౌలి పోలీస్‌స్టేషన్లకు తరలించారు.

**విద్యార్థులపై కేసులు దుర్మార్గం**

ఈ ఘటనలపై విద్యార్థి సంఘాల నేతలు ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు. బీఆర్ఎస్‌వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ ఎల్ మూర్తి, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్, పీడీఎస్‌యూ నేతలు విజయ్, నవీన్‌లు విద్యార్థులపై పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజీ ఎదుట విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో బహిరంగ నిరసన జరిగింది. పోలీసులు ర్యాలీని అడ్డుకోవడంతో ఉద్రిక్తత నెలకొంది. పలువురు విద్యార్థి నేతలను అదుపులోకి తీసుకోవడంతో ఆగ్రహించిన విద్యార్థులు నిరసనలు కొనసాగించారు.

**రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు**

హెచ్‌సీయూ భూముల విక్రయంపై ప్రతిష్టంభన పెరుగుతోంది. వరంగల్ కాకతీయ యూనివర్సిటీ వద్ద సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను విద్యార్థులు దహనం చేశారు. మహబూబ్‌నగర్ పాలమూరు యూనివర్సిటీ, కరీంనగర్ శాతవాహన యూనివర్సిటీ, నల్లగొండ మహాత్మాగాంధీ యూనివర్సిటీ, నిజామాబాద్ తెలంగాణ యూనివర్సిటీల్లోనూ నిరసనలు కొనసాగుతున్నాయి.

**బీజేపీ నేతల గృహ నిర్బంధం**

హెచ్‌సీయూ భూముల పరిరక్షణకు మద్దతుగా యూనివర్సిటీలోకి వెళ్లేందుకు సిద్ధమైన బీజేపీ ఎమ్మెల్యేలు పాయల్ శంకర్, సూర్యనారాయణ గుప్తా, కాసాని గణేశ్, ఏలేటి మహేశ్వర్‌రెడ్డిని పోలీసులు గృహ నిర్బంధం చేశారు. బీజేపీ నేతలు ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు.

**హైకోర్టులో పిటిషన్**

హెచ్‌సీయూ భూముల వేలాన్ని అడ్డుకోవాలని కోరుతూ వట ఫౌండేషన్ హైకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం (పిల్) దాఖలు చేసింది. బుధవారం అత్యవసర విచారణ చేపట్టనున్నట్లు ధర్మాసనం వెల్లడించింది.

**ప్రభుత్వ తీరుపై విపక్షాల ఆగ్రహం**

బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎన్‌వీ సుభాష్ మాట్లాడుతూ, విద్యార్థులపై లాఠీచార్జ్ దుర్మార్గమని, ప్రభుత్వం భూముల విక్రయం నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ నేతలు కూడా ప్రభుత్వ తీరును తప్పుబడుతున్నారు. హెచ్‌సీయూ భూముల విక్రయంపై విద్యార్థుల పోరాటం మరింత ఉధృతం కానున్న నేపథ్యంలో, హైకోర్టు విచారణ ఎలా కొనసాగుతుందో అన్న దానిపై ఉత్కంఠ నెలకొంది.

## ఆర్బీఐ 90వ వార్షికోత్సవ ముగింపు కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

ముంబయిలో భారతీయ రిజర్వ్ బ్యాంకు (ఆర్బీఐ) 90వ వార్షికోత్సవ ముగింపు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి మాట్లాడుతూ, దేశ ఆర్థిక ప్రగతిలో ఆర్బీఐ కీలక భూమిక పోషిస్తోందని అన్నారు. స్వాతంత్ర్యానికి ముందు పేదరికంతో ఇబ్బంది పడుతున్న దేశం, ఈ రోజు ప్రపంచ అగ్ర ఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా ఎదగడంలో ఆర్బీఐ కీలక పాత్ర పోషించిందని వివరించారు. రాష్ట్రపతి ముర్ము, దేశ ఆర్థిక వ్యవస్థలో స్థిరత్వాన్ని కొనసాగించడంలో ఆర్బీఐ విశ్వాసం సంపాదించిందని చెప్పారు. ధరల స్థిరీకరణ, ఆర్థిక వృద్ధి, సమగ్ర ఆర్థిక వ్యవస్థ లక్ష్యాలను కొనసాగిస్తూ, దేశాభివృద్ధికి మద్దతుగా నిలుస్తోందని వివరించారు. డిజిటల్ చెల్లింపుల్లో భారత్‌ను అగ్రగామిగా నిలిపేందుకు ఆర్బీఐ తీసుకున్న చర్యలను ప్రశంసించారు. యూపీఐ వంటి ఆవిష్కరణలు చెల్లింపుల రంగంలో విప్లవాత్మక మార్పులకు దారి తీశాయని చెప్పారు. డిజిటల్ లావాదేవీలను వేగవంతం చేసేందుకు ఆర్బీఐ ఆధునిక సాంకేతికతను అందుబాటులోకి తెచ్చిందని పేర్కొన్నారు. 'వికసిత్ భారత్ 2047' లక్ష్యాన్ని చేరుకోవడానికి ఆర్బీఐ కీలక భూమిక పోషిస్తుందని రాష్ట్రపతి ముర్ము విశ్వాసం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఎదురయ్యే సవాళ్లను అధిగమించి, ఆర్థిక రంగాన్ని మరింత స్థిరంగా, అభివృద్ధి దిశగా నడిపించేందుకు ఆర్బీఐ కృషి చేస్తుందని తెలిపారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం పాలనపై తీవ్ర స్థాయిలో విమర్శలు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు



తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పాలనపై తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. ప్రజలు మార్పు కోసం ఆశతో కాంగ్రెస్‌ను అధికారంలోకి తెచ్చినా, ఇప్పుడు తీవ్ర నిరాశకు గురవుతున్నారని ఆయన వ్యాఖ్యానించారు. ముఖ్యంగా రైతుల పరిస్థితి దారుణంగా మారిందని, వారి కళ్లలో కన్నీళ్లే మిగిలాయని పేర్కొన్నారు.

**రైతుల కష్టాలు తీవ్రతరం**

రైతులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని, ప్రభుత్వం వాటిని పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. సాగునీటి కొరత, ఫసల్ బీమా అమలు కాకపోవడం, విత్తనాల సమస్యలు, ఖర్చులు పెరిగిపోవడం వంటివి రైతులను తీవ్రమైన ఆర్థిక సంక్షోభంలోకి నెడుతున్నాయని అన్నారు. రైతుల దుస్థితి మరింత దిగజారకుండా ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

**ప్రజల్లో నిరాశ, ఆందోళన**

కేవలం రైతులే కాకుండా, విద్య, వైద్యం, ఉపాధి రంగాల్లో ప్రభుత్వ వైఫల్యాల వల్ల సమాజంలోని అన్ని వర్గాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయని ఆరోపించారు. ప్రభుత్వ నిర్ణయాలు ప్రజల్లో భవిష్యత్తుపై నమ్మకాన్ని దెబ్బతీసేలా ఉన్నాయని, ఇది ఆందోళన కలిగించే పరిణామమని అన్నారు.

**వరంగల్ బహిరంగ సభ పై భారీ అంచనాలు**

ఏప్రిల్ 27న జరగనున్న వరంగల్ బహిరంగ సభ ద్వారా ప్రజలకు ధైర్యం ఇచ్చేలా, వారి సమస్యలను స్పష్టంగా చర్చించేలా కార్యాచరణ ఉండాలని %ఖజ=% పార్టీ నేతలకు సూచించారు. ప్రజల్లో చైతన్యం తీసుకురావడానికి, రైతుల కోసం పోరాడేందుకు ఈ సభ కీలకమవుతుందని తెలిపారు. రైతులకు తక్షణ భరోసా కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## తెలంగాణ మంత్రివర్గ విస్తరణపై కాంగ్రెస్ ఎమ్మెల్యేల మంత్రిపదవుల ఆశలు

తెలంగాణ రాష్ట్రంలో మంత్రివర్గ విస్తరణ నేపథ్యంలో రంగారెడ్డి జిల్లాకు చెందిన కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఢిల్లీలో పార్టీ పెద్దలను కలిసి లాబీయింగ్ ముమ్మరం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి త్వరలో తన కేబినెట్‌ను విస్తరించనుండటంతో, ఈ జిల్లాకు మంత్రిపదవి కేటాయించాలని వారు కోరుతున్నారు.

**మంత్రిపదవి కోసం కాంగ్రెస్ ఎమ్మెల్యేల ప్రయత్నం**

రంగారెడ్డి జిల్లాకు చెందిన మల్ రెడ్డి రంగారెడ్డి, కాలే యాదయ్య, మనోహర్ రెడ్డి తదితర ఎమ్మెల్యేలు ఢిల్లీలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని కలిసి తమ అభిప్రాయాలను తెలియజేశారు. జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలంగా ఉన్నందున, మంత్రిపదవి ఖచ్చితంగా రావాలని వారు వాదిస్తున్నారు.

**రాహుల్, ఖర్గేకు లేఖ రాసిన మల్ రెడ్డి రంగారెడ్డి**

ఈ మేరకు మల్ రెడ్డి రంగారెడ్డి ఇప్పటికే రాహుల్ గాంధీ, ఖర్గేలకు లేఖ రాస్తూ తన అనుభవాన్ని ప్రస్తావించారు. జిల్లాలో పార్టీ బలోపేతానికి తాను చేసిన కృషిని గుర్తించి, మంత్రిపదవి కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.

**మంత్రివర్గ విస్తరణపై ఉత్కంఠ**

మంత్రివర్గ విస్తరణలో ఎవరెవరికి అవకాశం దక్కుతుందనేదానిపై సస్పెన్స్ కొనసాగుతోంది. కాంగ్రెస్ అధిష్టానం అన్ని సమీకరణాలను పరిశీలించిన తర్వాత నిర్ణయం తీసుకునే అవకాశముంది. రంగారెడ్డి జిల్లాకు మంత్రిపదవి దక్కుతుందా? ఎవరు మంత్రి అవుతారు? అనేది రాజకీయంగా ఆసక్తికరంగా మారింది.

నగరనిజం
అక్షరనిజం నగరనిజం

2 బుధవారం,ఏప్రిల్,2025

# మాస్ లీడర్, జననేత జగ్గారెడ్డి సినిమా ఆఫీస్ లాంఛనంగా ప్రారంభం

● మూవీ గ్లింప్స్‌ని రిలీజ్ చేసింది టీం.. మోస్ట్ పవర్ ప్యాక్డ్ మాస్ లీడర్‌గా గ్లింప్స్‌లో కనిపించిన జగ్గారెడ్డి.



హైదరాబాద్ ఏప్రిల్ 1 (నగరనిజం న్యూస్ )బీమాస్ లీడర్, జననేత జగ్గారెడ్డి సినిమా ఆఫీస్ లాంఛనంగా ప్రారంభించారు. ఆయన కుమార్తె జయలక్ష్మీ రెడ్డి, భరత్ సాయి రెడ్డి. ఉగాది పర్వదినాన ప్రారంభమైన ఈ సినిమా ఆఫీస్‌లో జరిగిన పూజలో పాల్గొన్నారు జగ్గారెడ్డి. విద్యార్థి నాయకుడిగా ప్రయాణం మొదలు పెట్టి అంచెలంచెలుగా రాష్ట్ర నాయకుడిగా ఎదిగారు జగ్గారెడ్డి. ఆయన సినిమా రంగంలో అడుగుపెడుతున్న కథలో టైటిల్ రోల్ పోషిస్తున్నాడు. జగ్గారెడ్డి పేరుతో నిర్మాణం కానున్న ఈ మూవీ ప్రీపొడక్షన్ పనులు శరవేగంగా నడుస్తున్నాయి. త్వరలో ప్రారంభంకానున్న జగ్గారెడ్డి సినిమా ఆఫీస్ ఉగాది పర్వదినాన ఆరంభించారు. ఈ సందర్భంగా మూవీ గ్లింప్స్‌ని రిలీజ్ చేసింది టీం. మోస్ట్ పవర్ ప్యాక్డ్ మాస్ లీడర్‌గా గ్లింప్స్‌లో కనిపించారు జగ్గారెడ్డి. ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ.. 'దర్శకుడు రామానుజం చూపించిన జగ్గారెడ్డి వార్ ఆఫ్ లవ్ పోస్టర్‌కి మొదట ఆకర్షితుడునయ్యాను. ఆతర్వాత ఆయన చెప్పిన కథ నాకు నచ్చింది. అందులో నా పాత్ర నాదే. అంతా ఒరిజినల్, మీకు తెలిసిన జెగ్గారెడ్డిని తెరమీద చూస్తారు. విద్యార్థి నాయకుడిగా మొదలైన నా ప్రయాణం రాష్ట్ర నాయకుడి వరకూ వచ్చిందంటే అందులో చాలా మలుపులున్నాయి. కుట్రలు, కుతంత్రాలు, హత్యా ప్రయత్నాలు దాటుకొని ఇంత వరకూ చేరిన నా ప్రయాణం ఈ కథలో కనపడుతుంది' అని అన్నారు. దర్శకుడు వడ్డి రామానుజం మాట్లాడుతూ.. 'ఈ సినిమాలో జగ్గారెడ్డి పాత్రతో పాటు మంచి ప్రేమకథకూడా ఉంటుంది. జగ్గారెడ్డి పాత్ర అద్దంలా ఉంటుంది. కానీ దాన్ని పగుల కొడితే అది ఒక ఆయుధం అవుతుంది. అదేఆయన పాత్ర. త్వరలోనే ఈ సినిమా ప్రారంభమవుతుంది. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనులు నడుస్తున్నాయి'అని తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్మాత జయలక్ష్మీ రెడ్డి పాల్గొన్నారు.

# ముగిసిన జాతీయ కరాటే ఛాంపియన్ షిప్ పోటీలు

● ఓవర్ ఆల్ ఛాంపియన్ షిప్ కైవసం చేసుకున్న ఢిల్లీ, మధ్యప్రదేశ్, హర్యానా

● హైదరాబాదులో ఆసియా కరాటే ఛాంపియన్ షిప్ నిర్వహిస్తాము

● తెలంగాణ కరాటే అసోసియేషన్ అధ్యక్షులు పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్



హైదరాబాద్ ఏప్రిల్ 1 (నగరనిజం న్యూస్ )బీ హైదరాబాద్ లోని గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో నాలుగు రోజుల పాటు జరిగిన కరాటే పోటీలు ఈరోజు ముగిసాయి. ముగింపు వేడుకల్లో తెలంగాణ టీపీసీసీ అధ్యక్షులు, రాష్ట్ర కరాటే అసోసియేషన్ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ 2027 ఆసియన్ కరాటే ఛాంపియన్ షిప్ పోటీలు హైదరాబాద్ లోనే నిర్వహించబోతున్నామని తెలంగాణ కరాటే అసోసియేషన్ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అన్నారు.యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా క్రీడా మైదానాల వైపు ఆకర్షితులు అయ్యేటట్లు ఆరోగ్యవంతమైన సమాజం క్రీడా మైదానం నుండే ప్రారంభమవుతుందని ఆలోచనతో రేవంత్ రెడ్డి గారి ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతుందని అన్నారు సీఎం రేవంత్ గారి ప్రోత్సాహంతో గత ఏడాది కాలం నుండి తెలంగాణ రాష్ట్రం అనేక జాతీయ అంతర్జాతీయ పోటీలకు ఆతిథ్యం ఇచ్చిందని, రానున్న రోజుల్లో మరిన్ని వేడుకలకు తెలంగాణ వేదిక కాబోతుందని అన్నారు.2027 ఆసియన్ కరాటే ఛాంపియన్ షిప్ హైదరాబాదులో నిర్వహించబోతున్నామని ఆయన తెలిపారు.ఓవర్ ఆల్ ఛాంపియన్ షిప్ కైవసం చేసుకున్న ఢిల్లీ, మధ్యప్రదేశ్, హర్యానా నాలుగు రోజుల పాటు జరిగిన ఈ పోటీలలో28 రాష్ట్రాలతో పాటు ఆర్మీ, పారా మిలటరీ విభాగాలకు చెందిన మొత్తం 36 జట్లు పాల్గొనగా ఓవరాల్ ఛాంపియన్ షిప్ గా ఢిల్లీ మధ్యప్రదేశ్ హర్యానా జట్లు నిలిచాయి.విజేతలకు టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కరాటే ఇండియన్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు భారత్ శర్మ కార్యదర్శి సంజీవ్ జాంగ్ర లు బహుమతులు అందజేశారు

● సీఎం సందేశం

ఈ పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులకు అభినందనలు, నిర్వాహకులకు ధన్యవాదాలు తెలుపుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన సందేశాన్ని పంపారు విజేతలకు, పోటీలలో పాల్గొన్న క్రీడాకారులకు తన అభినందనలు, శుభాకాంక్షలు తెలుపుతూ, జాతీయస్థాయి పోటీలకు క్రీడాకారులు తరచుగా రావడం తెలంగాణ ఆతిథ్యాన్ని క్రీడాకారులు అందుకోవడం తమకి ఎంతో సంతోషం కలిగిస్తుందని ఆయన అన్నారు.బడ్జెట్ లో క్రీడలకు తగినన్ని నిధులు కేటాయించి ప్రోత్సహిస్తున్నామని చెప్పిన సీఎం,స్పోర్ట్స్ యూనివర్సిటీ యువతకు, క్రీడాకారులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి కరాటే ఇండియా అధ్యక్షులు భారత్ శర్మ, నిర్వాహకులు కీర్తన్, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు

● 400 ఎకరాల భూమి అమ్మకాల ప్రయత్నాలను విరమించుకోవాలి

● సీపీఐ(ఎం) జిల్లా కార్యవర్గ సభ్యులు బి.సామేల్



ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 1 ( నగరనిజం ) : హైదరాబాదు సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులమీద, యూనియన్ నాయకుల మీద పోలీసుల నిర్బంధాన్ని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ తరఫున తీవ్రంగా ఖండిస్తున్నామని, హెచ్.సీ.యు భూముల రక్షణ కోసం సీపీఎం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధర్నాకు వెళ్లకుండా ముందస్తుగా సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బి.సామేల్, జిల్లా కమిటీ సభ్యులు సిహెచ్ జంగయ్య, పంది జగన్ లను పోలీసులు అరెస్టు చేయడాన్ని ఖండించాలని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు బి సామేల్ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా పోరాటాల మీద, నాయకుల మీద నిర్బంధం పెరిగిందని వారు విమర్శించారు. గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ వారు అనేక మాయ మాటలు చెప్పారని ఇప్పుడు అధికారం చేపట్టాక గత ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు ఈ ప్రభుత్వం అనుసరిస్తుందని విమర్శించారు. తమ ప్రభుత్వ మనుగడ కోసం ప్రభుత్వ భూములను అమ్ముకోవడమెట్లా కరెక్ట్ అని ప్రశ్నించారు. 400 ఎకరాల సెంట్రల్ యూనివర్సిటీ భూమిని అమ్మకానికి పెట్టే ప్రయత్నాలను ప్రభుత్వము ఇప్పటికైనా విరమించుకోవాలని డిమాండ్ చేశారు. విశ్వవిద్యాలయాలను, విద్యా వ్యవస్థను బలోపేతం చేయవలసిన దశలో రాష్ట్ర ప్రభుత్వం ఇందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నదని అన్నారు. యూనివర్సిటీకి చెందిన 400 ఎకరాల భూమిని ప్రభుత్వం వెనక్కు తీసుకొని అమ్మకానికి పెట్టిందని ఇప్పటికైనా విశ్వవిద్యాలయానికి కేటాయించిన భూమిని అమ్మకానికి పెట్టవద్దని, యూనివర్సిటీ అభివృద్ధికే వినియోగించాలని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ స్టూడెంట్స్ యూనియన్ నాయకత్వంలో గత కొద్ది రోజులుగా విద్యార్థులు పోరాడుతున్నారని అన్నారు. ఉన్నట్టుండి నిన్న పెద్ద ఎత్తున పోలీసులు హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ తూర్పు క్యాంపస్‌లోకి బుల్డోజర్లతో ప్రవేశించడాన్ని, ప్రభుత్వం ఎంపిక చేసిన 400 ఎకరాల స్థలం దాటి తూర్పు క్యాంపస్ స్థలంలో కూడా చదును చేయడాన్ని ఖండిస్తున్నామని అన్నారు. అమ్మొద్దని ప్రశ్నిస్తున్నా విద్యార్థులను అరెస్టు చేయడం, పోలీస్ స్టేషన్లల్లో నిర్బంధించారని పైగా మరోసారి ఆందోళన చేయబోమని అంగీకరిస్తూ వీడియో చేస్తేనే విడుదల చేస్తామని ఒత్తిడి చేయడం ఇది అభ్యంతరకరం, అప్రజాస్వామికమని దీనిని అందరూ ఖండించాలని అన్నారు. ప్రజాస్వామ్య పునరుద్ధరణ తన ఏడవ గ్యారెంటీగా ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇంత అప్రజాస్వామికంగా వ్యవహరించడాన్ని ఖండిస్తున్నామని, 400 ఎకరాల భూమి అమ్మకం ప్రయత్నాలను విరమించాలని, విద్యార్థుల మీద కేసులు ఉపసంహరించకోవాలని, తక్షణం అరెస్టు చేసిన విద్యార్థులను, రాష్ట్రవ్యాప్తంగా సీపీఐ(ఎం) నాయకత్వాన్ని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# పేదల కడుపు నింపాలన్నదే కాంగ్రెస్ లక్ష్యం

● గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కప్పాటి పాండురంగ రెడ్డి



మహేశ్వరం, ఎప్రిల్ 01, (నగరనిజం) :సన్న బియ్యంతో పేదల కడుపు నింపాలనే లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విప్లవాత్మక నిర్ణయం తీసుకున్నారని రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ కప్పాటి పాండురంగ రెడ్డి పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా కందుకూరు మండల పరిధిలోని బాచుపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పంపిణీ చేస్తున్న సన్న బియ్యం కార్యక్రమాన్ని ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కప్పాటి పాండురంగ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం నాటి నుండి నేటి వరకు పేదల పక్షాన నిలబడి పేదల కోసం పోరాడుతుందని ఆయన అన్నారు. నిరుపేదల ఆహార భద్రతకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు. బడుగు బలహీన వర్గాల దళిత గిరిజన బీసీ మైనారిటీ ప్రజలకు ఆహార భద్రత కల్పించాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని ఆయన అన్నారు. తెల్ల రేషన్ కార్డు కలిగిన కుటుంబాలకు ప్రతి ఒక్కరికి ఆరు కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ కొనసాగుతుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో కపాటి భూపాల్ రెడ్డి ఆరోగ్య రెడ్డి కత్తుల వెంకటేష్. తదితరులు పాల్గొన్నారు.

# మీరా కుమార్ పుట్టినరోజు సందర్బంగా వృద్ధులకు అనాధలకు పండ్లు పంపిణీ



హైదరాబాద్ ఏప్రిల్ 1 (నగరనిజం న్యూస్)బీ మాజీ లోక్సభ స్పీకర్ సి డబ్ల్యూ సి సభ్యురాలు మీరా కుమార్ పుట్టినరోజు సందర్భంగా ఆది లీలా ఫౌండేషన్ మాతృదేవోభవ సత్సంగ్ మరియు పలు స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో హైదరాబాద్ మియాపూర్ లోని ఆశ్రియా ఓల్డ్ ఏజ్ హోమ్ నందు పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆమె కేంద్ర మంత్రిగా లోక్సభ స్పీకర్గా సిడబ్ల్యుసి సభ్యురాలుగా ఆల్ ఇండియా సమతా మూమెంట్ అను స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షురాలుగా చేసిన సేవలు గుర్తు చేసుకుంటూ వృద్ధులకు అనాధలకు పండ్లు మరియు కేకులను ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆది లీల ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ ఆదినారాయణ మాతృదేవోభవ సత్సంగ్ అధ్యక్షుడు కేబీ శ్రీధర్ రెండు తెలుగు రాష్ట్రాల మాతృదేవోభవ సత్సంగ్ సెక్రటరీ విజయ కనకదుర్గ నేషనల్ కోఆర్డినేటర్ సెలవరాజ్ నేషనల్ స్పోక్స్ పర్సన్ నవీన రాణి బాబు జగ్జీవన్ రామ్ సమతా మూమెంట్ సెక్రటరీ నాగేంద్ర హరి వోల్టేజ్ హోం సెక్రటరీ రజిత తదితరులు పాల్గొన్నారు

# కన్నడిగులు ద్రవిడులు కారా?

● భారత సుదర్శన్, విశ్లేషకులు సీనియర్ జర్నలిస్ట్.



హైదరాబాద్ ఏప్రిల్ 1 (నగరనిజం న్యూస్ )బీతమిళనాడు ముఖ్యమంత్రి, డిఎంకె పార్టీ అధినేత ఎం.కె.స్టాలిన్ ఉగాది పండుగ సందర్భంగా

సామాజిక మాధ్యమంలో తెలుగు, కన్నడిగులను ద్రవిడులుగా సంభోదిస్తూ సందేశం ఇవ్వడం చర్చనీయాంశంగా మారిన విషయం తెలిసిందే. కన్నడిగులు (కర్ణాటక ప్రజలు) భాష పరంగా, ప్రధానంగా జాతి పరంగా కూడా ద్రావిడ ప్రజలుగా పిలువబడుతుండటం శతాబ్దాలుగా జరుగుతున్నదే. 'ద్రవిడ' అనే పదం ప్రధానంగా దక్షిణ భారతదేశం మరియు మరికొన్ని ప్రాంతాలలో కనిపించే భాషలు, జాతి సమూహాల కుటుంబాన్ని సూచిస్తుంది. కన్నడిగులు మాట్లాడే భాష కన్నడ, ద్రావిడ భాషలలో ఒకటి. ద్రావిడ కన్నడిగులు, తమిళులు, తెలుగువారు మరియు మలయాళీలు వంటి ఇతర సమూహాలతో పాటు ఈ విస్తృత ద్రావిడ గుర్తింపులో అంతర్భాగం.

● కన్నడిగులు ద్రావిడ వారసత్వం..

చారిత్రక ఆధారాలు, భాషాశాస్త్రం, జాతిశాస్త్రం పురాతత్వం, సంస్కృతిశాస్త్రం ఆధారంగా కన్నడిగులు ద్రవిడులనే సమాధానం ఇవ్వాల్సి ఉంటుంది. భాషాశాస్త్రం ప్రకారం.. కన్నడ భాష ద్రావిడ భాషా కుటుంబానికి చెందినది. ఇది తమిళం, తెలుగు, మలయాళం లాంటి భాషలకు సమీప సంబంధమున్నదిగా భాషావేత్తలు అంగీకరిస్తారు. ఆది ద్రావిడ భాష నుండి కన్నడ వికాసం పొందిందని భాషాశాస్త్ర పరిశోధనలు సూచిస్తున్నాయి. శాతవాహనుల కాలం (క్రీ.పూ. 2వ శతాబ్దం) నాటికి కన్నడ భాష ప్రాచీన రూపంలో ఉనికిలోకి వచ్చింది. హాలేగన్నడ భాష క్రీ.శ. 450 నాటికి అభివృద్ధి చెందింది. చారిత్రక ఆధారాల ప్రకారం.. ద్రావిడ ప్రజలు దక్షిణ భారతదేశపు ప్రాచీన నివాసితులు అనే సిద్ధాంతాన్ని పురావస్తు, భాషాశాస్త్ర పరిశోధనల ద్వారా నిర్ధారించగలిగారు. హరప్పా నాగరికత (ఇండస్ వ్యాలీ సివిలైజేషన్) ప్రజలు ద్రావిడ మూలాలు కలిగినవారని కొన్ని పరిశోధనలు సూచిస్తున్నాయి. హరిహరేశ్వర శాసనాలు (6వ శతాబ్దం) మొదలుకొని, కన్నడ లిపి మరియు ద్రావిడ సంస్కృతి మధ్య సంబంధాన్ని తెలియజేస్తున్నాయి. 12వ శతాబ్దం బసవన్న, శరణు ఉద్యమం కన్నడ భాష మరియు ద్రావిడ సంస్కృతికి బలమైన ప్రమాణంగా నిలుస్తుంది. పురావస్తు ఆధారాల ప్రకారం..హంపి, బాదామి, ఐహొళె లాంటి ప్రదేశాలలో ద్రావిడ శైలిలో గల ఆలయ నిర్మాణాలు కనిపిస్తాయి. వీటిని క్షత్రపులు, కాదంబులు, చాళుక్యులు, రాష్ట్రకూటులు, హొయాస్యాళ్ళు అభివృద్ధి చేశారు. ఈ రాజవంశాల పాలనలో ద్రావిడ భాషలు, సంస్కృతి, సంప్రదాయాలు ప్రధానంగా కొనసాగాయి. జాతిశాస్త్ర పరంగా...దక్షిణ భారత ప్రజలు జాతి రీత్యా ద్రావిడ మూలాలున్నవారనే పరిశోధనలు కొన్ని ఉన్నాయి. మతపరంగా మరియు సంస్కృతిపరంగా కన్నడిగుల సంప్రదాయాలు, ఆచారాలు ద్రావిడులకే చెందినవిగా కనబడతాయి. వీరశైవ మరియు లింగాయత మతాలు ద్రావిడ మూలాలను కలిగి ఉన్నాయి. కన్నడ భాషలో పంచతంత్ర, మహాభారతం, రామాయణం అనువాదాలు కనబడినా, ప్రాచీన ద్రావిడ ఇతిహాసాలు కూడా కన్నడ సాహిత్యంలో ప్రముఖంగా ఉన్నాయి. కన్నడిగులు భాషాశాస్త్రం, సంస్కృతి, చరిత్ర ఆధారంగా ద్రావిడులే అనే విషయం స్పష్టంగా తెలుస్తుంది. ఇతర జాతులైన ఆర్య, మంగోలాయిడ్, మొఘల్, ఇటలియన్ ప్రభావాలు కారణంగా కన్నడిగుల సంస్కృతిలో కొంత మిశ్రమత ఉంది.

● కన్నడిగులు ద్రావిడులే..

భాష, సంస్కృతి, చరిత్ర అన్ని కోణాల్లో కన్నడ ద్రావిడ మూలాలు స్పష్టంగా కనిపిస్తాయి. ఆది శంకరాచార్యులు 'ద్రవిడ' అనే పదాన్ని సృష్టించారు. దీని అర్థం 'త్ర' ం 'విద్' = మూడు మహాసముద్రాలు కలిసే భూమి. మూడు మహాసముద్రాలతో కప్పబడిన భారతదేశంలోని దక్షిణ భాగంలోని భూమిని ద్రావిడ అని పిలుస్తారు. అందువల్ల ఈ ప్రాంతంలో నివసించే ప్రజలు ద్రావిడులు. ఆది శంకరుడు కూడా తనను తాను 'ద్రవిడ శిశు' లేదా ద్రవిడ ప్రాంత బిడ్డగా అభివర్ణించుకున్నాడు. (సౌందర్యలహరి 75వ శ్లోకం). రవీంద్రనాథ్ ఠాగూర్ రాసిన జాతీయ గీతంలో కూడా ద్రవిడ అని ప్రస్తావించారు. దక్షిణాసిలో ద్రావిడ లేదా ద్రావిడ భాషా సమూహం ముఖ్యమైనది. మిగిలిన భారతీయ భాషల నుండి ద్రావిడ భాషలను వేరు చేసే స్పష్టమైన వ్యాకరణం ఉంది. ద్రావిడ వర్సెస్ ఆర్యన్ చర్చ దాదాపు ఒక శతాబ్దానికి పైగా కొనసాగుతూనే ఉన్నది. కన్నడిగుల మరియు తెలుగువారు భౌగోళిక మరియు భాషా కోణం నుండి తమను తాము ద్రావిడులుగా భావిస్తారు. కానీ రాజకీయ లేదా సైద్ధాంతిక కోణం నుండి ఎక్కువగా లేదనేది నా అవగాహన. పాత కన్నడ (హాళెగన్నడ) తమిళంతో చాలా పోలి ఉంటుంది. తమిళనాడు, కర్నాటకలలోని చాలా ఆలయాలు కూడా ద్రావిడ శైలిలో నిర్మించబడ్డాయి. శృంగేరి పీఠం, ద్వైత, అద్వైత మతపద్ధతుల ద్వారా సంస్కృత ప్రభావం కూడా ఉంది. కన్నడిగుల సంస్కృతి ద్రావిడ మూలాలతో ముడిపడివుంది. లింగాయత, వీరశైవం లాంటి మతపద్ధతులు పూర్తిగా ద్రావిడ మూలాలకే చెందినవి. కన్నడ సాహిత్యంలో పురాణాలు, వచన కవిత్వం (%ధీుయిఖుఝుఅఖు, ూఎెఖు మీఖుష్టుఎవజఅ%) ద్రావిడ భావజాలానికి అనుగుణంగా ఉన్నాయి. ఆహార అలవాట్లు, నృత్య-సంగీత రూపాలు కూడా ఇతర ద్రావిడ రాష్ట్రాల సంస్కృతికి దగ్గరగా ఉంటాయి. ద్రావిడ భాషా కుటుంబంలో కీలకమైన కన్నడ భాషతో వారి అనుబంధం కారణంగా వారు ద్రావిడులుగానే పరిగణించాలి. గుర్తింపులో వ్యక్తిగత లేదా సాంస్కృతిక వైవిధ్యాలు ఉంటే ఉండవచ్చు. కానీ భాషా, చారిత్రక ఆధారాలు కన్నడిగులను ద్రవిడులుగానే అధికంగా పరిగణిస్తున్నాయి. దక్షిణ భారత గుర్తింపుల యొక్క గొప్ప వస్త్రధారణ, వారి ఉమ్మడి వారసత్వాన్ని అభినందించడానికి ఈ అవగాహన చాలా ముఖ్యమైనది. కాలక్రమంలో కొన్ని ఆర్య మతపద్ధతులు, సంస్కృత ప్రభావం కూడా కలిసిపోయినా, ప్రస్తుత భారత రాజకీయ పరిణామాలలో ఎవరెన్ని వివాదాలను ప్రధానంగా చూపినా కన్నడిగులు మాత్రం ద్రావిడ జాతికి చెందినవారే..మన సంస్కృతీ, సాంప్రదాయాలను, ఔన్నత్యాన్నీ చాటుతున్నవారే!.

(వ్యాసకర్త దృష్టికోణం నుంచి రాయబడింది)

# పేదలు సన్నబియ్యాన్ని సద్వినియోగం చేసుకోవాలి

● మాజీ జడ్పీ చైర్ పర్సన్ తీగల అనిత రెడ్డి



మహేశ్వరం, ఎప్రిల్ 01, (నగరనిజం) :రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సన్నబియ్యాన్ని ప్రతి అర్హతగల కుటుంబం సద్వినియోగం చేసుకోవాలని రంగారెడ్డి జిల్లా మాజీ జడ్పీ చైర్ పర్సన్ తీగల అనిత రెడ్డి పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా కందుకూరు మండల పరిధిలోని పులిమామిడి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఆమె సన్నబియా పంపిన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏనుగు జంగారెడ్డి మహేశ్వరం మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణ నాయక్ అందుగుల సత్యనారాయణ, బుక్క ప్రశాంతి పాండురంగ రెడ్డి భానూరి నరేందర్ రెడ్డి, గంగవరం మల్లయ్య పాపగల రవీందర్, మునగాల రమేష్ చారి బుక్క మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో బీసీలకు విద్యా ఉద్యోగ రాజకీయాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలి

- ప్రభుత్వం ఆమోదించిన రెండు బిల్లులను కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్లో ప్రవేశపెట్టి వెంటనే ఆమోదించాలి
- బీసీ ఆజాది జేపీసీ ఆధ్వర్యం లో జంతర్ మంతర్ వద్ద సత్యాగ్రహ దీక్ష




న్యూ డిల్లీ ఏప్రిల్ 1 (నగరనిజం న్యూస్ )బీరాష్ట్రంలోని బీసీలకు విద్యా ఉద్యోగ రాజకీయాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిన రెండు బిల్లులను కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్లో ప్రవేశపెట్టి వెంటనే ఆమోదించాలని, ఆమోదించిన బిల్లులను రాజ్యాంగంలోని తొమ్మిదో షెడ్యూల్లో చేర్చాలని, దేశ వ్యాప్తంగా చేపట్టే జన గణనలో కుల గణన చేపట్టాలని బీసీ ఆజాది జేఏసీ ఆధ్వర్యంలో జక్కని సంజయ్ నేత అధ్యక్షతన జంతర్ మంతర్ వద్ద సత్యాగ్రహ దీక్ష చేపట్టడం జరిగింది, ఈ కార్యక్రమం లో హిందూ బీసీ మహాసభ అధ్యక్షులు బత్తుల సిద్దేశ్వర పటేల్ ఆమరణ నిరాహార దీక్షకు పూనుకున్నారు. బీపీ మండల్ మనుమడు, ప్రొఫెసర్ సూరజ్ మండల్ మాట్లాడుతూ స్వాతంత్ర భారతదేశంలో బీసీలను అగ్రవర్ణ పాలకులు అన్ని రంగాలలో అణచివేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎవరూ అడగకముందే అగ్రవర్ణాలలోని పేదలకు మోదీ ప్రభుత్వం 10 శాతం రిజర్వేషన్లను కల్పించారని విమర్శించారు. ఓబీసీలకు జనాభా ప్రతిపాదికగా దేశవ్యాప్తంగా విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాలలో రిజర్వేషన్లు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఆమోదించిన బీసీ బిల్లులను కేంద్రప్రభుత్వం వెంటనే పార్లమెంటులో ప్రవేశపెట్టి ఆమోదించాలని డిమాండ్ చేశారు.బీసీల హక్కుల సాధన కోసం దేశవ్యాప్త పోరాటాన్ని ముమ్మరం చేస్తామన్నారు. సీపీఐ(ఎంఎల్)లిబరేషన ఎంపీ రాజారాం సింగ్ మాట్లాడుతూ జక్కని సంజయ్ ఆధ్వర్యంలో చేస్తున్న దీక్షకు తమ పూర్తి మద్దతును ప్రకటించారు, దేశంలో సగానికి పైగా ఉన్న బీసీలు విద్యా ఉద్యోగ వ్యాపార రాజకీయ రంగాల్లో వెనుకబడి ఉన్నారని వారికి తగీన ప్రాతినిధ్యం దగ్గాలంటే జనాభా లెక్కలు తేలాలని, బీసీల గణన తప్పకుండా జరగాలని, దానికోసం తమ పార్టీ పోరాటం చేస్తుందని, తాను పార్లమెంట్లోనూ ప్రస్తావిస్తానన్నారు.మాజీ రాజ్యసభ సభ్యులు వి. హనుమంతరావు మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే తెలంగాణ బీసీ బిల్లును తొమ్మిదో షెడ్యూల్లో చేర్చాలని, దేశవ్యాప్తంగా కుల గణన చేయాలని అన్నారు. ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య మాట్లాడుతూ బీసీ గణన కోసం తమ మద్దతు ఉంటుందని అన్నారు.కాంగ్రెస్ పార్టీ ఓబిసి సెల్ జాతీయ కోఆర్డినేటర్ మనోజ్ కుమార్,వినోద్ పవార్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా కుల గణన కోసం జరిగే పోరాటంలో తమ పాత్ర కచ్చితంగా ఉంటుందని ప్రకటించారు. సిపిఐ పార్టీ ఢిల్లీ కార్యదర్శిలు శంకర్ లాల్, కేహేర్ సింగ్ మాట్లాడుతూ ప్రతి వ్యక్తి అభివృద్ధి దేశ అభివృద్ధి అవుతుందని, దేశం అభివృద్ధి చెందిన దేశంగా మారాలంటే బీసీలు అభివృద్ధి చెందాలని బీసీల అభివృద్ధి కోసం హక్కులు కావాలని హక్కులు కావాలంటే లెక్కలు తేలాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నేషనల్ ఓబీసీ ఇంటలెక్షన్ ఫారం అధ్యక్షులు ఆళ్ల రామకృష్ణ, తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు మేకపోతుల నరేంద్ర గౌడ్ ,ఆల్ ఇండియా ఓబిసి విద్యార్థి సంఘం అధ్యక్షుడు కిరణ్ కుమార్, చాపర్తి కుమార్, డా. పరికీపండ్ల అశోక్, సతీష్ పటేల్, కొంగర నరహరి తదితర వందలాదిమంది అభిమానులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్క రేషన్ కార్డు ద్వార సన్నబియ్యం

- తెలంగాణ ప్రజల సంక్షేమం కోసం



మేడ్చల్ మల్కాజిగిరి ఏప్రిల్ 1 (నగరనిజం న్యూస్ )బీముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్ ఉగాది రోజున సన్న బియ్యం సరఫర కార్యక్రమం ప్రారంభించిన సందర్భంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి మరియు కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ గారి ఆదేశాల మేరకు ఈ రోజు కూకట్ పల్లి నియోజకవర్గం లో మూసాపేట్ డివిజన్ రేషన్ షాప్ నెంబర్ 3384030 టి కృష్ణారావు గారి రేషన్ షాప్ లో నియోజకవర్గం మరియు డివిజన్ కాంగ్రెస్ పార్టీ తరపున కాంగ్రెస్ నాయకులు రేషన్ కార్డు దారులకు సన్న బియ్యం పంపిణి కార్యక్రమం ప్రారంబించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు గత బిఆర్ఎస్ ప్రభుత్వం కెసిఆర్ తన పదవీ కాలంలో పేదలకు నాణ్యమైన బియ్యం అందకుండా చేశారని.బి ఆర్ ఎస్ పాలనలో పిడిఎస్ బియ్యాన్ని బ్లాక్ మార్కెటింగ్ చేయడం ద్వారా రైస్ మిల్లర్లు ధనవంతులయ్యారు అని వారు దానిని కిలోకు రూ.10కి సేకరించి, నాణ్యమైన బియ్యంగా తిరిగి మిల్లింగ్ చేసి, బిఆర్ఎస్ హయాంలో కిలోకు రూ.30కి విక్రయించారని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రభుత్వ ఆహార భద్రత సంస్థ తరపున రేవంత్ రెడ్డి ఈ పథకాన్ని ఇప్పుడు ప్రతి ఒక్క రేషన్ కార్డుదారుల కుటుంబాలు చక్కగా వండిన బియ్యాన్ని తినగలగాలి అని ఉద్దేశం తో ఈ సన్న బియ్యం పథకం ప్రారంభించారు అని అన్నారు. రాష్ట్రంలో సన్న బియ్యాన్ని రేషన్ షాపుల ద్వారా సరఫరా చేయడ%శీ% రాష్ట్రంలో మైలురాయని కాంగ్రెస్ ప్రభుత్వం 1982 లో కోట్ల విజయభాస్కర రెడ్డి ప్రభుత్వంలో రేషన్ కార్డు దారులకు కిలో బియ్యం రూ.1.90 అందజేశారు అన్నారు 1983లో ఎన్.టి. రామారావు గారు, 2004 లో వైస్ రాజశేఖర్ రెడ్డి ప్రారంభించిన కిలోకు రూ.2 బియ్యం పథకం, తరువాత 2014 వరకు రూ.1 బియ్యం పథకం, రాష్ట్రంలో కేంద్ర కాంగ్రెస్ ప్రభుత్వం తరపున కొనసాగించింది అన్నారు. తర్వాత ఏ ప్రభుత్వం చేపట్టని పని మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపట్టి అర్హులైన పేదలందరికి సన్న బియ్యం పథకం తో ప్రభుత్వ రేషన్ షాపుల ద్వారా పంపిణి చేస్తున్నారు అని వారు అన్నారు ఈ కార్యక్రమం లో కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు బి బ్లాక్ ప్రెసిడెంట్ తూము వేణు కాంగ్రెస్ నాయకులు సప్పిడి భాస్కర్, ఎల్లేష్ యాదవ్, తూము కొండల్, కాస నర్సింహా యాదవ్, బి. ప్రభాకర్, మల్లేష్ యాదవ్, జోజమ్మ, నర్సింహా చారి, ఎండీ నయీమ్, మైసయ్య యాదవ్, శేషపాల్ సింగ్, బాణాల వెంకటేష్, కర్రేమ్మ తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ ప్రభుత్వం రియల్ ఎస్టేట్ వ్యాపారం ప్రారంభించిందా?

- బిజెపి తెలంగాణ ప్రధాన అధికార ప్రతినిధి మీడియా ఇంచార్జ్ ఎన్.వి.సుభాష్



హైదరాబాద్ ఏప్రిల్ 1 (నగరనిజం న్యూస్ న్యూస్) రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం గచ్చిబౌలిలోని హైదరాబాద్ యూనివర్సిటి సమీపంలో ఉన్న 400 ఎకరాల విలువైన భూములను విక్రయించే దిశగా తీసుకున్న నిర్ణయాన్ని తెలంగాణ ప్రధాన అధికార ప్రతినిధి ల మీడియా ఇంచార్జ్ ఎన్.వి.సుభాష్ తీవ్రంగా ఖండించారు. రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయంతో విద్యార్థుల నుండి విస్తృతంగా నిరసనలు వ్యక్తమవుతున్నాయన్నారు. ప్రజాస్వామిక పాలన అంటే ప్రజల భద్రత, వారి హక్కుల రక్షణ. కానీ, ఇప్పుడు రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్రంలో ఆర్థిక సంక్షోభాన్ని పూడ్చేందుకు ప్రభుత్వ భూములను అమ్మాలనుకోవడం మూర?త్వమని విమర్శించారు. భూములను అమ్మడం ద్వారా ప్రభుత్వానికి అస్తిత్వం ఎలా లభిస్తుంది అని సుభాష్ ఆగ్రహం వ్యక్తం చేశారు.హెచ్ సీయూలో భూముల అమ్మకానికి వ్యతిరేకంగా, పర్యావరణ పరిరక్షణ దిశగా, ప్రజల ప్రయోజనాలను రక్షించే లక్ష్యంతో విద్యార్థులు నిరసన తెలిపారని, అయితే పోలీసులు విద్యార్థులపై విచక్షణారహితంగా లాఠీచార్జ్ చేయడం దుర్మార్గమని ఎన్.వి. సుభాష్ మండిపడ్డారు. పోలీసులను అడ్డుపెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న చర్యలను ఆయన ఖండించారు. దీన్ని ప్రజాస్వామిక హక్కులపై చేయబడిన అనాగరిక దాడిగా ఆయన పరిగణించారు.ఈ సందర్భంగా.. చరిత్రను స్మరించుకుంటూ, 2007-08లో కాంగ్రెస్ ప్రభుత్వం ఈ భూమిని ఢిల్లీ కి చెందిన రియల్ ఎస్టేట్ డెవలపర్‌కు అప్పగించాలని ప్రయత్నించిందని.. అప్పటికీ రేవంత్ రెడ్డి %ఖణూ% నాయకుడిగా ఈ ఆలోచనను తీవ్రంగా వ్యతిరేకించారని.. మరి ఇప్పుడు ఎందుకు ఆయన భిన్నంగా వ్యవహరిస్తున్నారని సుభాష్ ప్రశ్నించారు. ప్రజల కోసం పోరాడే వారు ఇప్పుడు తన గత నిర్ణయాలను వదిలి ఆర్థిక అవసరాల పేరుతో ప్రజల భూమిని అమ్మడానికి ముందుకు వస్తున్నారా? అని సుభాష్ ప్రశ్నించారు. ప్రజా ఆస్తుల విక్రయాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తోందని సుభాష్ వెల్లడించారు. ప్రజాస్వామిక పాలన అంటే ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునే విధంగా ఉండాలి. కానీ ఇలా పబ్లిక్ అసెట్స్‌ను వేలం వేసి ఆర్థిక సంక్షోభం నుంచి బయట పడాలని పాలకులు భావిస్తున్నారంటే, ప్రజలు ఇలాంటి నిర్ణయాలను ఎప్పటికీ మన్నించరని రేవంత్ ప్రభుత్వాన్ని ఎన్.వి.సుభాష్ హెచ్చరించారు.

# ఆరు గ్యారంటీలు అమలుపరిచే వరకు ప్రజల పక్షాన పోరాడుతాం

- భారతీయ జనతా పార్టీ



చౌటుప్పల్ ఏప్రిల్ 1 (నగర నిజం) : తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం 2023 ఎన్నికల సందర్భంగా అనేక హామీల తో అధికారంలోకి వచ్చి ఇప్పటికీ 450 రోజులు గడిచింది.ఇచ్చిన హామీలను 6 గ్యారంటీలు 420 హామీలు నెరవేర్చనందున చౌటుప్పల్ మండల భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నేలపట్ల, రెడ్డి బావి గ్రామాలలో ప్రజలలో చైతన్యం రావడం కొరకు మహిళలకు మహాలక్ష్మి పథకం 2500, వృద్ధాప్య పింఛన్లు చేయూత 4000, విద్యార్థినులకు స్కూటీలు, రైతు భరోసా పథకాల పై దరఖాస్తులను ప్రజల నుండి స్వీకరించడం జరిగింది. ఈ దరఖాస్తులను మండల రెవెన్యూ అధికారులకు, ఆర్డిఓ, జిల్లా కలెక్టర్ కు అందించడం జరుగుతుంది. ఈ పథకాలు అమలు చేసే వరకు భారతీయ జనతా పార్టీ ప్రజల పక్షాన పోరాటం చేస్తుంది.ఈ కార్యక్రమాలు డి నాగారం,ఆరెగూడెం కాట్రేవు,గ్రామాలలో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం లో చౌటుప్పల్ మండలం అధ్యక్షులు కైరం కొండ అశోక్, అసెంబ్లీ కన్వీనర్ దూడల బిక్షం గౌడ్, ఉడుగు యాదయ్య, కంది లక్ష్మారెడ్డి, మునగల తిరుపతిరెడ్డి, చినుకని మల్లేష్ యాదవ్, మహిపాల్ రెడ్డి, శాగా చంద్రశేఖర్ రెడ్డి, మునగాల రాజశేఖర్ రెడ్డి, కట్ట కృష్ణ,దిండు భాస్కర్, నూనె మాధవి, సహదేవ్, రేవల్లి స్వప్న, సత్యనారాయణ, మునగాల జనార్ధన్ రెడ్డి, నిమ్మల సత్యనారాయణ, మహేష్ ,బద్దం కృష్ణ, అనంతుల ఐలయ్య, గంగనబోయిన ఐలయ్య, వికార సుధాకర్ రెడ్డి, బొంగు వెంకటేశం గౌడ్, మలిగ వెంకటేశం, పి శ్రీనివాస్ చారి, సిలువేరు రమేష్,పాక రఘు,పందుల భరత్, పందుల వెంకటేశం, దెందే అడవయ్య,సుంకంటి ఆదిరెడ్డి, గోధుమ గడ్డ నరేందర్ రెడ్డి, బచ్చా ఐలయ్య, కడగంచి శ్రీశైలం, మల్లయ్య,మహేష్, అంజయ్య, శ్రీనివాసులు, బొడుపలి మల్లేష్,గట్టు పవన్,పిన్నింటి చంద్ర, శేఖర్ రెడ్డి,జూపల్లి మల్లేష్, పులిగిల్ల లక్ష్మణ్,బాబు చారితదితరులు పాల్గొన్నారు.

# సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన కార్పొరేటర్ గజ్జల లక్ష్మీ వెంకన్న

- సీఎం రేవంత్ రెడ్డి మరియు మంత్రుల ఫోటోలకు పాలాభిషేకం .



ఖమ్మం : ఏప్రిల్ 1, ( నగర నిజం బ్యూరో ):ఖమ్మం నగర 28వ డివిజన్ ప్రకాశ్ నగర్ లో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం కార్యక్రమాన్ని 28వ డివిజన్ కార్పొరేటర్ గజ్జల లక్ష్మీ వెంకన్న పాల్గొని ప్రారంభించారు . ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఈ పథకం నిరుపేదలకు ఒక వరమ్మన్నారు . ఆహార భద్రతాకార్డులకు ఒక్కొక్కరికీ ఆరు కేజీలు , అన్నపూర్ణకార్డు లబ్ధిదారులకు పది కేజీలు , అంత్యోదయ కార్డు లబ్ధిదారులకు ముప్పై కేజీల చొప్పున అందించనున్నట్లు తెలిపారు . కావున డివిజన్ లో ఉన్న లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు . సీఎం రేవంత్ రెడ్డి మరియు మంత్రుల ఫోటోలకు పాలాభిషేకం చేశారు . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అంకాల వీరభద్రం సుంకర సతీష్ వర్మ జెట్టి లింగరాజు కోంద్రు చైతన్య కుమార్ అఫ్జల్ ఆముదాల లక్మన్ ఉప్పి రెడ్డి బాశెట్టి నాగేశ్వరరావు గాడుదల వెంకటేష్ గంగరబోయిన రవి బొడ్డు శ్రీను బొడ్డు వెంకన్న వీర్ల రమణ ఆటో కనకయ్య తదితరులు పాల్గొన్నారు .

# చెన్నారంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం చేపట్టినారు

- హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్న లబ్ధిదారులు



ఖమ్మం : ఏప్రిల్ 1, ( నగర నిజం బ్యూరో ):మార్చి 30 వ తారీఖున హుజూర్ నగర్ పట్టణంలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీద ప్రారంభించిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం.. మంగళ వారం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని రేషన్ దుకాణాల్లో అట్టహాసంగా ప్రారంభిచారు. అందులో భాగంగా నేడు పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండలం చెన్నారం గ్రామంలో రేషన్ దుకాణం డీలర్ బట్టపోతుల కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యులతో పాటు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు లబ్ది దారుల సమక్షంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని అట్టహాసంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా సొసైటీ మాజీ చైర్మన్ చింతనిప్పు సైదులు మాట్లాడుతూ... ఎన్నో ఏండ్ల నుండి పేద ప్రజలు సన్న బియ్యం పంపిణీ కోసం ఎదురు చూస్తున్నారని.. నేడు ఈ కల ఇందిరమ్మ ప్రభుత్వంలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో సాకారం ఐయ్యిందని హర్షం వ్యక్తం చేశారు. ఆదర్శ రైతు మంకెన వెంకటేశ్వర్లు ఈ సందర్భంగా మాట్లాడుతూ..సన్న బియ్యం పేదలకు ప్రభుత్వం అందించటం పేదలకు వరం అని ఈ అవకాశాన్ని ప్రతీ లబ్ది దారుడు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రామ ప్రజలకు డీలర్ నిత్యం అందుబాటులో ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ వందనపు నాగేశ్వరరావు, షుగర్ కేన్ డెవలప్మెంట్ కౌన్సిల్ డైరెక్టర్ జోగుపర్తి కృష్ణారావు, మాజీ సర్పంచ్ షేక్ మస్తాన్, మానుకొండ శ్రీనివాసరావు, ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు షేక్ మధార్, సుల్తాన్ వీరబాబు, మద్దెల రవిళ, గంజిగుంట్ల వెంకన్న, అవుట మధు,గంటెల కుమార్, ఇల్లుట్ల సైదులు,తోళ్ల వీరస్వామి, నెమలి వెంకన్న, గంజికుంట్ల ఎర్ర స్వామి,తదితరులు పాల్గొన్నారు.

# నేలకొండపల్లి మండలం అనాసాగరం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ప్రతి ఇంటికి సన్న బియ్యం కార్యక్రమాన్ని చేపట్టినారు,



ఖమ్మం : ఏప్రిల్ 1, ( నగర నిజం ప్రతినిధి ): అనాసాగరం గ్రామం లోని ఇందిరమ్మ కమిటీ సభ్యులు తుమ్మలపల్లి వెంకటనారాయణ షేక్ మదార్ సాహెబ్ బొడ్డు నాగేశ్వరరావు కర్రీ మహాలక్ష్మి దేశ బోయిన రేణుక మరియు అనాసాగరం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కర్రీ నరసయ్య మేళ్లచెరువు నాగేశ్వరరావు చిలక బత్తిన వీరబాబు తాటికొండ కృష్ణయ్య నోముల వెంకట్ నారాయణ రామకృష్ణ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# ఏదులాపురం మున్సిపాలిటీ అభివృద్ధికి రూ.90.50లక్షలు

- మంత్రి పొంగులేటి చొరవతో సుడా నుంచి నిధులు మంజూరు



ఖమ్మం : ఏప్రిల్ 1, ( నగర నిజం బ్యూరో ): ఏదులాపురం మున్సిపాలిటీ తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రత్యేక చొరవతో పాలేరు నియోజకవర్గంలో నూతనంగా ఏర్పడిన ఏదులాపురం మున్సిపాలిటీ అభివృద్ధికి సుడా నుంచి రూ.90.50లక్షల విడుదల అయ్యాయి. ఈ విషయాన్ని సంబంధిత మున్సిపల్ అధికారులు ధృవీకరించారు. ప్రధానంగా వేసవి అధికంగా ఉండటంతో దానిని దృష్టిలో ఉంచుకుని తాగునీరు సమస్య తలెత్తకుండా వాటి పరిష్కారం కోసం రూ.50లక్షలు, మున్సిపాలిటీ పరిధిలో నూతనంగా ఏర్పడిన డివిజన్ల సుందరీకరణలో భాగంగా డివైడర్ల మధ్య మొక్కల ఏర్పాటుకు రూ.15.50లక్షలు, అదేవిధంగా ప్రజల ఆరోగ్యాన్ని, భద్రతను దృష్టిలో ఉంచుకుని శానిటేషన్, ఎల్ఈడీ వీధిలైట్ల ఏర్పాటుకు రూ. 25లక్షల కేటాయింపు జరిగింది. ఇతర మున్సిపాలిటీలకు ధీటూగా ఏదులాపురం మున్సిపాలిటీని తీర్చిదిద్దేందుకు మంత్రి పొంగులేటి విశేష కృషి చేస్తున్నారని క్యాంపు కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి తెలిపారు. నిధుల విడుదల పై సర్వత్రా హర్షం వ్యక్తం అవుతుందని ఆయన పేర్కొన్నారు.

# రాయగూడెం గ్రామంలో సన్నబియ్యం పంపిణీ చేసిన ఖమ్మం జిల్లా బిసి సెల్ ఉపాధ్యక్షులు బోయిన వేణు



ఖమ్మం : ఏప్రిల్ 1,( నగర నిజం బ్యూరో ): పాలేరు నియోజకవర్గ నేలకొండపల్లి మండలం రాయగూడెం గ్రామంలో ప్రజాపాలన తెలంగాణ ప్రభుత్వం లో పేదవాడి ఆకలి నింపాలని రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి మరియు ఉపముఖ్యమంత్రి వర్యులు మల్లు భట్టి విక్రమార్క ఆహార పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి లక్ష్యం..మంగళవారం రాయగూడెం గ్రామంలో రేషన్ షాప్ వద్ద పేదవాడికి ఉచితంగా సన్నబియ్యం పథకాన్ని ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా బిసి సెల్ అధ్యక్షులు బోయిన వేణు ఈ కార్యక్రమంలో నంబూరి నరేష్ తీగ రమణయ్య సూరేపల్లి రామారావు తీగ రాములు పతానపు నాగయ్య మాతంగి తులసయ్య బోయిన నాగరాణి బోయిన విజయలక్ష్మి గోగుల ఈశ్వరమ్మ బైరు లక్ష్మీనారాయణ కోటా ఇంచార్జ్ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన మాట నిలబెట్టుకున్న సీఎం రేవంత్ రెడ్డి

- సన్న బియ్యంతో పేదల సంతోషం
- గజ్వేల్ ఏఎంసీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్



గజ్వేల్ ప్రజ్ఞాపూర్, ఏప్రిల్, 1,(నగరనిజం): రాష్ట్ర ప్రజలకు ఉచిత సన్న బియ్యం పంపిణీ ప్రారంభించి సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల హామీని నిలబెట్టుకున్నారని గజ్వేల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్ కార్డు ద్వారా అందిస్తున్న ఉచిత సన్న బియ్యం పంపిణీని మంగళవారం మున్సిపాలిటీ పరిధిలోని పలు రేషన్ దుకాణాలలో ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్దార్ ఖాన్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం పనిచేసే ప్రభుత్వమని, గతంలో రూ. 5 కిలో బియ్యం ఉన్నదాన్ని 2004లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వైయస్ రాజశేఖర్ రెడ్డి రూ. 2 లకు బియ్యం ఇచ్చారని తదుపరి కాంగ్రెస్ హయాంలోనే తలసరి నాలుగు కిలోలు ఉన్న బియ్యాన్ని ఆరు కిలోలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాన్నిదీనన్నారు. ఇప్పుడు కూడా సన్న బియ్యం ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందన్నారు. ప్రజలు రేషన్ కార్డు ద్వారా అందిస్తున్న సన్నబియ్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా సూచించారు. కార్యక్రమంలో ఏఎంసి డైరెక్టర్ కరుణాకర్ రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్ , అజ్గర్, జంగం రమేష్ గౌడ్, ఉడెం శ్రీనివాస్ రెడ్డి, దప్పు గణేష్, సత్యం, అరుణ్ ,శ్రావణ్, ఇదిగాని శివులు, దయ్యాల యాదగిరి, కిష్ట రెడ్డి, అంజద్, తదితరులు పాల్గొన్నారు

# ప్రజ్ఞాపూర్ లో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం



గజ్వేల్ ప్రజ్ఞాపూర్ , ఏప్రిల్ ,1,(నగరనిజం): ప్రియతమ ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి ఎలక్షన్లో ఇచ్చిన హామీల లో భాగంగా ప్రజలకు రేషన్ షాప్ లో సన్న బియ్యం కార్యక్రమాన్ని ఈరోజు ప్రజ్ఞాపూర్ లో 15వ వార్డ్ ,3వ వార్డు, 4వ వార్డు,16వ వార్డు లలోని ప్రజలకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఉడెం సారిక శ్రీనివాస్ రెడ్డి, కన్నా యాదవ్ ,బద్రి, మంగల్ పాండే స్వామి, గుండు లక్ష్మణ్, తాజా మాజీ కౌన్సిలర్ సమీర్, ఇదిగాని శివులు, డైరెక్టర్ వహీద్ ఖాన్, రాజు గౌడ్ ,నాగరాజు, పెర్క నాగరాజు,రామ జోగి వెంకటేష్ , మాజీ ఎంపీటీసీ గుజ్జ వెంకటేశం ,తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది

# రేపు పాన్‌గల్ కు ఎమ్మార్పీఎస్ జాతీయ ప్రధానకార్యదర్శి కోళ్లశివ మాదిగ రాక



కొల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని పాన్ గల్ మండలం కార్యాలయానికి బుధవారం ఎమ్మార్పీఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి కోళ్ల శివమాదిగ, కోల్ల వెంకటేష్ మాదిగ, వస్తున్నారు.అనంతరం ఎస్ సి లపై జరుగుతున్న దాడులు చర్యలపై పోలీసు విభాగం తో చర్చించే అవకాశం ఉంది.అనంతరం ఇతరబ్ కార్యక్రమాలలో పాల్గొంటారు. పాంగల్ మండల అధ్యక్షులు పెరుమల్ల రామకృష్ణ, అది స్వామి మాదిగ, చింతకుంట కొండల్ మాదిగ, ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు గంధం లక్ష్మయ్య మాదిగ , ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు ఎర్రం యాదగిరి మాదిగ, ఎమ్మార్పీఎస్ చందాపూర్ మద్దిలేటి, వనపర్తి జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు కొమ్ము కేశవులు , సింగవరం రాములు, , మంద నరసింహ, కల్మూరి వెంకటేష్, ఆత్మకురు మందకృష్ణ మాదిగ, జమ్మాపూర్ ఎమ్మార్పీఎస్ నాయకులు ఎర్రం ఈ. రాములు , ఎర్రం సిద్దయ్య, ఎర్రం సుందరమ్మ , ఎర్రం నాగమ్మ, పెరుమాల్ల నాగరాజు, ఎర్రం బాలనర్సమ్మ, ఎర్రం చంద్రమ్మ, ఎర్రం రేణుక, మల్లెపు విష్ణు, ,ఎర్రం హుస్సన్, ఎర్రం రాములు, ఎర్రం నగేష్ ,ఎర్రం ఎంపీటీసీ కురుమయ్య, మల్లేవు గోవిందు ,మల్లెపు కక్కయ్య, మల్లెపు గోవిందు, మల్లేపు విష్ణు, మల్లెపు టైలర్ రాజు, ఎర్రం ప్రశాంత్ , టైలర్ రాజు, మల్లేవు గోవిందు ,మల్లేవు కురుమూర్తి, ఎర్రం శివయ్య ఎర్రం ,శ్రీనివాసులు, ఎర్రం తదితరులు వస్తున్నారు. ఎమ్మార్పీఎస్ శ్రేణులు, కార్యకర్తలు హాజరవ్వాలని మండల అధ్యక్షులు పెరుమల్ల రామకృష్ణ పేర్కొన్నారు.

# కొత్తూరు చౌక ధర దుకాణంలో సన్నబియ్యాన్ని ప్రారంభించిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్,



షాద్నగర్ ప్రతినిధి ఏప్రిల్ 1 నగర నిజం కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలో కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు జాండగూడెం సుదర్శన్ గౌడ్, ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సన్నబియ్యం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మున్సిపల్ చైర్ పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్ తో కలిసి సన్న బియ్యం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం చరిత్రలోనే సన్న బియ్యం పంపిణీ శాశ్వతంగా నిలిచిపోతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో సరిత,మున్సిపల్ కమిషనర్ వీరేందర్,ఎమ్మార్వో రాములు, వైస్ చైర్మన్ డొలి రవీందర్, కొత్తూరు ఉమ్మడి మండలం మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్ ,మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి,వైస్ చైర్మన్ బాబర్ ఖాన్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు హరినాథ్ రెడ్డి, కొత్తూరు మున్సిపల్ కౌన్సిలర్లు హేమ దేవేందర్ ,కమ్మరి జనార్దన్ చారి,మాజీ ఉప సర్పంచ్ లు దయానంద్ గుప్తా,దయ్యాల మల్లేష్, యువ నాయకుడు నవీన్ చారి,పెంటయ్య యాదవ్, జగన్ గౌడ్, విజయ్,ఆంజనేయులు గౌడ్, నరసింహ గౌడ్,చింత సాయి తేజేశ్వర్,విశాల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు

# ముద్దపూర్ గ్రామంలో ఉచిత సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం



కుకునూరు పల్లి మండలం, ఏప్రిల్ , 1,(నగరనిజం): మన ప్రియతమ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఎలక్షన్లో ఇచ్చిన హామీల మేరకు ఈరోజు తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఉచిత సన్న బియ్యం పంపిణీ ముద్దపూర్ గ్రామంలో ఉచిత సన్న బియ్యం పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యకంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు కొంతం రాజుముదిరాజ్, మల్లం యాదగిరి, తూమ్ ప్రతాప్, తూమ్ కర్ణాకర్, గొడుగు కిషన్,పెద్దులు యైకుంతం, మల్లం స్వప్న,తూమ్ అనురాధ,తదితరులు పోల్గనారు

# నందిగామ బస్టాండ్ ఆవరణలో చలివేంద్రం కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే ఈర్లపల్లి శంకర్



షాద్నగర్ ప్రతినిధి ఏప్రిల్ 1 నగర నిజం నందిగామ మాజీ సర్పంచ్ కొమ్ము కృష్ణ సొంత ఖర్చులు బస్టాండ్ వద్ద చలివేంద్రం ఏర్పాటు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన షాద్నగర్ ఎమ్మెల్యే ఈర్లపల్లి శంకర్, మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, నందిగామ ఎస్సై గోపాలకృష్ణ కలిసి చలివేంద్ర కేంద్రాన్ని ప్రారంభించారు. మాజీ సర్పంచ్ కొమ్ము కృష్ణను అభినందించిన ఎమ్మెల్యే .చలివేంద్రం ద్వార ఎంతోమంది బాటసారిలకు, పనుల కోసం మండల కేంద్రానికి వచ్చే ప్రజలకు, కార్మికులకు, కర్షకులకు. వాహనదారులకు, ప్రయాణికులకు చలివేంద్రం ద్వార మేలు జరుగుతున్నారు.పదవులు ఉన్నా లేకున్నా ప్రజా సేవ చేస్తున్న వారికి ప్రజలు తప్పక ఆదరిస్తారని కృష్ణ సేవలను మెచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్,నందిగామ ఎస్ఐ గోపాలకృష్ణ, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జంగ నర్సింలు,మాజీ ఎంపీటీసీలు చంద్రపాల్ రెడ్డి, కుమార్ గౌడ్, ఏఎంసీ డైరెక్టర్ చాకలి నరసింహులు,బిజెపి నాయకులు అశోక్ గౌడ్ ,పిట్టల రాములు, నవపేట్ రవీందర్ గౌడ్, ఎస్టీ సెల్ అధ్యక్షుడు పాతలావత్ శ్రీను,,శివగళ్ళ సుమన్ ,ఏకుల అంజయ్య, ఎర్రగారి రమేష్, ఏ వెంకటేష్ గౌడ్, ఏపూరి ఆనందం, మహేష్ ,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# సన్న బియ్యం పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



మహేశ్వరం ఎప్రిల్ 01 (నగరనిజం) :ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం కార్యక్రమాన్ని రంగారెడ్డి జిల్లా కందుకూరు మండల పరిధిలోని దావూద్ గూడా గ్రామపంచాయతీ లో మాజీ సర్పంచ్ విజయ రాజు నాయక్ సన్న బియ్యం కార్యక్రమాన్ని లాంచనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎంపీటీసీ రాజమ్మ తదితరులు పాల్గొన్నారు.

# అనంత రావు పల్లి గ్రామంలో ఉచిత సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం



గజ్వేల్ మండలం, ఏప్రిల్ , 1,(నగర నిజం): మన ప్రియతమ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఎలక్షన్లో ఇచ్చిన హామీల మేరకు ఈరోజు తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఉచిత సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో భాగంగా. అనంతరావుపల్లిలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు. గజ్వేల్ మండల యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ బైరం రమేష్. మరియు గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకులు దామనమైన మల్లేశం ఆధ్వర్యంలో ఉచిత సన్న బియ్యం పంపిణీ జరిగింది . ఈ కార్యక్రమంలో డీలర్ దాసరి సుధాకరు కాంగ్రెస్ నాయకులు దారా మల్లేశం. మంకిడి ప్రభాకర్ తుమ్మ స్వామి గోపాల్ కొప్పు రవి బైరం కరుణాకర్.దాసరి రాజు, బైరం రాజు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు. సంతోషం వ్యక్తం చేశారు

# బండపల్లి గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్ లో మొదటి విజేత గెలుచుకున్న జై శ్రీరామ్ జట్టు

- మొదటి విజేత జై శ్రీరామ్ జట్టు
- రెండో విజేత శ్రీ కృష్ణ జట్టు
- కెప్టెన్ :మినిగా బ్రహ్మ నాయుడు





వనపర్తి జిల్లా : నగర నిజం ఏప్రిల్ 2(ప్రతినిధి ఎర్రమను బాలరాజు)మండలంలోని బండపల్లి గ్రామంలో ఉగాది పండుగ సందర్భంగా క్రికెట్ ప్రీమియర్ లీగల్ సీజన్ 3 ఇందులో ఎనిమిది జట్లు అడగ క్రికెట్ కు మొదటి దాత మాజీ ఎంపిటిసి ప్రేమ్ కుమార్ నాయుడు10,000, ఇవ్వడం జరిగింది.రెండవ బహుమతి యుగంధర్ నాయుడు కుమార్5000, ఇవ్వడం జరిగింది.వెంకట్ నాయుడు 100 మంది క్రికెటర్స్ కు టీషర్ట్స్ సాసర్ పంపిణీ చేశారు , ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ క్రీడలను అలవర్చుకోవాలి క్రీడలో ఆరోగ్యానికి మంచివి అని అన్నారు. అందరూ స్నేహభావంతో కలిగి ఉండాలని వారు కోరారు. ఇందులో భాగంగా మొదటి విజేత జైశ్రీరామ్ కెప్టెన్ బ్రహ్మ టీం మొదటి విజేతగా గెలుపొందారు.. రెండో విజేత కెప్టెన్ విష్ణు మూర్తి నాయుడు, టీం గెలుపొందారు. ఇరువురికి బహుమతులు దాతలు అందజేశారు. ఆర్గనైజేషన్ వెంకటేష్, శివకృష్ణ, రమేష్, సురేష్ కురుమూర్తి, క్రికెట్ జట్లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చకచకంగా పని చేశారు.

# కొత్తూరు పోలీసులు అక్రమ అరెస్టులతో ఉద్యమలను ఆపలేరు.

- బిజెపి పార్టీ నాయకులు, సిఐటియు నాయకులు




కొత్తూరు మున్సిపాలిటీ కేంద్రంలోని కొత్తూరు పోలీస్ స్టేషన్ 400 ఎకరాల భూమి అమ్మకాన్ని ఆపాలని పోరాడుతుంటే ఆ విద్యార్థులను ముందస్తు అరెస్టు చేయడం దుర్మార్గం అని జిల్లా కౌన్సిలింగ్ నెంబర్ మంగలి రమేష్, అన్నారు. బిజెపి పార్టీ ఆధ్వర్యంలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో ఉన్న భూములను కాపాడాలని చలో సెంట్రల్ యూనివర్సిటీ కార్యక్రమాన్ని పోలీసులు ముందస్తు అరెస్టు చేయడానికి వారు తీవ్రంగా విమర్శించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. గత తెరాస ప్రభుత్వం పదేళ్ల పాలనలో వేల కోట్ల రూపాయల అప్పులు చేసి అభివృద్ధికి కాకుండా ఖర్చులకు దారి మళ్లించి ఇప్పుడు నా కాంగ్రెస్ ప్రభుత్వం ఆ అప్పుల భారం తట్టుకోలేక కాంగ్రెస్ ప్రభుత్వం భూములు అమ్ముతూ ప్రజలను మోసం చేస్తుంది ప్రయత్నం చేస్తుంది భవిష్యత్ తరాలను దృష్టిలో పెంచుకొని సెంట్రల్ యూనివర్సిటీ ని అభివృద్ధి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది కాబట్టి యూనివర్సిటీ భూములను కాపాడడం కోసం ప్రజలు ప్రజాసంఘాలు విద్యావంతులు మేధావులు ఐక్యంగా పోరాటాలు నిర్వహించి యూనివర్సిటీ భూములను కాపాడే విధంగా పోరాటాలు నిర్వహిస్తారని ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిలింగ్ నెంబర్ మంగలి రమేష్, జిల్లా గిరిజన మోర్చ కార్యదర్శి కేతవత్ కుమార్ నాయక్, కొత్తూరు మున్సిపాలిటీ ఉపాధ్యక్షుడు అరవింద్, మండల్ ఉపాధ్యక్షుడు గొడుగు శ్రీనివాస్, తదితరులు అరెస్టు చేసిన వారిలో ఉన్నారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

నగరనిజం

అక్షరనిజం నగరనిజం

2 బుధవారం,ఏప్రిల్,2025

# కుంట్లూరు సమీపంలోని కొలను శివారెడ్డి నగర్‌లో కే.ప్రసన్న లక్ష్మీ నేతృత్వంలో మకున్స్ కిడ్స్ ప్రీస్కూల్‌ను ఘనంగా ప్రారంభించారు



కుంట్లూరు సమీపంలోని కొలను శివారెడ్డి నగర్‌లో కే.ప్రసన్న లక్ష్మీ నేతృత్వంలో మకున్స్ కిడ్స్ ప్రీస్కూల్‌ను ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మనసురాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి, పెద్ద అంబర్పేట్ మాజీ వైస్ చైర్మన్ చామ సంపూర్ణ విజయ శేఖర్ రెడ్డి, హయత్ నగర్ కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ చామ కృష్ణారెడ్డి, మాజీ కౌన్సిలర్లు ఓరుగంటి సుజాత కిషన్ గౌడ్, కొండల్ గౌడ్, జోర్క గీతా శ్రీరాములు, కందాడి అనుపమ సుప్రసేనారెడ్డి, చెవుల హరిశంకర్ ముదిరాజ్, హయత్ నగర్ సిఐ నాగరాజు గౌడ్, సైబరాబాద్ క్రైమ్ సిఐ మన్మోహన్ , కొలను శివారెడ్డి నగర్ అధ్యక్షులు కోలన్ నరేందర్ రెడ్డి ,ఉపాధ్యక్షులు దేవేందర్ రెడ్డి,తదితరులు హాజరయ్యారు.అతిథులు మాట్లాడుతూ … చిన్నారుల ప్రాథమిక విద్యకు ప్రీస్కూల్‌లు కీలక భూమిక పోషిస్తాయని, ఉత్తమమైన విద్య అందించేందుకు ఇటువంటి విద్యాసంస్థలు అవసరమని పేర్కొన్నారు. పిల్లల అభివృద్ధికి సమగ్రంగా దోహదపడే విధంగా మకున్స్ కిడ్స్ ప్రీస్కూల్ ప్రత్యేక కార్యక్రమాలను అమలు చేయాలని సూచించారు.నిర్వాహకులు ప్రసన్న లక్ష్మీ మాట్లాడుతూ, చిన్నారులకు ఉత్తమ విద్యతో పాటు మానసిక, శారీరక వికాసాన్ని పెంపొందించేలా ఈ ప్రీస్కూల్‌ను రూపకల్పన చేశామని తెలిపారు. ఆధునిక పద్ధతుల్లో బోధన విధానాలను అనుసరిస్తామని, పిల్లల భవిష్యత్తుకు మెరుగైన బాట వేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి డివిజన్ అధ్యక్షులు మునగాల హరీష్ రెడ్డి ,కొండల్ రెడ్డి ,ప్రజా ప్రతినిధులు స్థానిక వాసులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# లైంగిక దాడికి పాల్పడిన ఏడుగురు నిందితులను కఠినంగా శిక్షించాలి

- బిఆర్ఎస్ పార్టీ నాగర్ కర్నూలు జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు డీకే మాదిగ డిమాండ్



నాగర్ కర్నూలు జిల్లా: నగర నిజం ఏప్రిల్ 2 నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ పేట ఆంజనేయ స్వామి ఆలయంలో శనివారం నాడు జరిగిన లైంగిక దాడి జరిగిన మొక్కులు తీర్చుకోవడానికి వచ్చిన ఒక మహిళ తన సోదరుడు, అయితే మొక్కులు తీర్చుకున్న అనంతరం అమ్మాయి బహిర్ భూమికి వెళితే, అక్కడే మద్యం సేవిస్తూ, వాళ్ల అన్నను దారుణంగా కొట్టి చెట్టుకు కట్టేసి, ఏడు మంది ఆటో డ్రైవర్లు ఆమె బహిర్ భూమికి వెళ్లిన సంగతి గమనించి వెంటనే ఆ యువతి పై ఉన్న బట్టలు మొత్తం ఊడదీసి విచక్షణారహితంగా ఏడు మంది ఆటో డ్రైవర్లు మద్యం మత్తులో ఆ అమ్మాయికి నరకం చూపిస్తూ రాత్రి 10 గంటల నుంచి తెల్లవారుజాము 4 గంటల వరకు, ఒకరి తర్వాత ఒకరు లైంగిక దాడికి పాల్పడుతూ ఆ సమయంలో ఆ యువతి దిక్కుతోచని పరిస్థితుల్లో దాహం వేస్తుందని అడిగిన పాపానికి, నోట్లో మూత్రం పోసిన దుండగులను వెంటనే అరెస్టు చేసి ఉరిశిక్ష అమలు చేయాలని సదరు నాగర్ కర్నూల్ జిల్లా పోలీస్ యంత్రాంగానికి, బి ఆర్ఎస్ పార్టీ నాగర్ కర్నూల్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు డీకే మాదిగ ఒక ప్రకటనలో జిల్లా పోలీస్ యంత్రంగానికి విజ్ఞప్తి చేశారు. అయితే మొత్తం మీద హోం శాఖ మంత్రి లేకనే ఈ రకంగా అమ్మాయిలపై లైంగిక దాడులు జరుగుతున్నాయని, హోం శాఖ పదవిని రేవంత్ రెడ్డి తన వద్ద ఉంచుకోకుండా వెంటనే హోంశాఖ మంత్రిని ప్రకటించాలని డీకే మాదిగ ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. సొంత ముఖ్యమంత్రి గారి జిల్లాలో ఈ రకంగా అమ్మాయిలపై లైంగిక దాడులు జరగడం చాలా దురదృష్టకరము కాబట్టి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే స్పందించి ఏడు మంది దుండగులను వెంటనే అరెస్టు చేయించి , ఉరిశిక్ష అమలు అయ్యే విధంగా కార్యాచరణ తీసుకోవాలని రేవంత్ రెడ్డి గారికి డీకే మాదిగ విజ్ఞప్తి చేశారు. ఆ అమ్మాయిని దారుణంగా అతికిరాతకంగా లైంగిక దాడికి పాల్పడడమే కాకుండా, అమే ఒంటిపై ఉన్న బంగారు ఆభరణాలు, వెండి ఆభరణాలు, దోచుకొని వెళ్లడం జరిగింది. కాబట్టి నాగర్ కర్నూలు జిల్లా పోలీస్ యంత్రాంగం వెంటనే స్పందించి వాళ్లను పట్టుకొని కఠినంగా శిక్షించి ఉరిశిక్ష పడే విధంగా చర్య తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కి అదేవిధంగా నాగర్ కర్నూల్ జిల్లా పోలీస్ యంత్రాంగానికి, బి ఆర్ఎస్ పార్టీ తరఫున మరీ మరీ విజ్ఞప్తి చేస్తున్నా డీకే మాదిగ బిఆర్ఎస్ పార్టీ నాగర్ కర్నూల్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు

# తాండూర్ రైల్వేస్టేషన్‌లో పోలీసుల తనిఖీ



నగర నిజం తాండూర్ ప్రతినిధి ఏప్రిల్ 1:వికారాబాద్ జిల్లా తాండూర్ రైల్వే స్టేషన్‌లో ప్రభుత్వ ఆదేశాలతో డిఎస్పీ బాలకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు తనిఖీ చేశారు. రైల్వే స్టేషన్లో స్టేషన్ పరిసరాలు, పలు రైళ్ల నుంచి వచ్చే ప్రయాణికుల బ్యాగ్ లను క్షుణ్ణంగా పోలీసులు తనిఖీ చేశారు. అనుమానాస్పద వ్యక్తులు, వస్తువులు కపిపించిన వెంటనే తమకు సమాచారం అందించాలని పోలీసులు సూచించారు.

# నేడు నియోజకవర్గంలో ఉచిత సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాలు

- ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



వనపర్తి జిల్లా: నగర నిజం ఏప్రిల్ 2 ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి నేడు బుధవారం నాడు నియోజకవర్గంలోనీ మండలాలలో లాంచనంగా ప్రారంభించనున్నారు వివిధముగా ఉదయం 10:30 గంటలకు ఖిల్లా ఘణపురం మండల కేంద్రంలోని 3వ నెంబర్ రేషన్ షాప్ లో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారూ ఉదయం 11:30 గంటలకు పెద్దమందడి మండల కేంద్రంలోని 1వ రేషన్ షాపులో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు మధ్యాహ్నం 12:30 గంటలకు వనపర్తి పట్టణంలోని 1వ నెంబర్, 9వ నెంబర్, 20వ రేషన్ షాపులలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారుమధ్యాహ్నం 3 గంటలకు గోపాల్పేట మండల కేంద్రం సాకల్ పల్లి రోడ్డులో గల 22వ రేషన్ షాపులో సన్న బియ్యం కార్యక్రమాన్ని ప్రారంభిస్తారుసాయంత్రం 4 గంటలకు పెబ్బేరు మండల కేంద్రంలోని రెండవ నెంబర్ రేషన్ షాపులో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభిస్తారు,కావున ఇట్టి కార్యక్రమాలకు ఆయా మండలాల మరియు వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు, పెద్దలు, తాజా, మాజీ ప్రజా ప్రతినిధులు హాజరై విజయవంతం చేయవలసిందిగా మనవి ఎమ్మెల్యే ఒక ప్రకటనలో తెలిపారు

# సొమ్మొకడిది... సోకొకడిది - బీజేపీ నేత చిటికెల వెంకటయ్య

- సన్నబియ్యానికి ప్రధాని మోడీ 40 రూపాయలు ఇస్తున్నాడన్న చిటికెల వెంకటయ్య
- రేషన్ షాపుల ఎదుట వివరాలు పెట్టాలని డిమాండ్



రాజేంద్రనగర్, ఏప్రిల్ 1(నగరనిజం ప్రతినిధి):పేద ప్రజలకు సన్నబియ్యాన్ని పంపిణీ చేస్తున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గొప్పలు చెప్పుకుంటున్నారని, ముఖ్యమంత్రి వ్యవహార శైలి సొమ్మొకడిది సోకొకడిది అన్నట్లుగా తయారైందని భారతీయ జనతా పార్టీ శంషాబాద్ మండల అధ్యక్షుడు, పెద్దతూప్ర మాజీ సర్పంచ్ చిటికెల వెంకటయ్య విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేస్తున్న సన్న బియ్యం పథకం అమలులో కేంద్ర ప్రభుత్వం వాటా 40 రూపాయలు అయితే రాష్ట్ర ప్రభుత్వ వాటా కేవలం పది రూపాయలు మాత్రమేనని ఆయన గుర్తు చేశారు. రేషన్ షాపుల ఎదుట రేషన్ బియ్యం పంపిణీ పథకం లో కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం వాటా ఎంతో ప్రభుత్వం రేషన్ దుకాణాల ఎదుట వివరాలు అందుబాటులో ఉంచాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్నట్లు గొప్పలు చెప్పుకుంటోందని చిటికెల వెంకటయ్య విమర్శించారు. వాస్తవానికి ఈ పథకం అమలులో కేంద్ర ప్రభుత్వం వాటా 90 శాతం ఉండగా రాష్ట్ర ప్రభుత్వం వాటా కేవలం 10 శాతం మాత్రమేనని ఆయన గుర్తు చేశారు. ప్రస్తుతం పేద ప్రజలకు రూపాయికి కిలో బియ్యం చొప్పున పంపిణీ చేస్తున్న రేషన్ బియ్యం పథకం అమలులో కేంద్ర ప్రభుత్వం 40 రూపాయలు భరిస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం తన వాటాగా కేవలం పది రూపాయలు మాత్రమే బరిస్తోందని చిటికెల వెంకటయ్య వివరించారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం సొమ్మొకడిది సోకొకడిది అన్న చందంగా కేంద్ర ప్రభుత్వ పథకాలను తమ పథకాలుగా చెప్పుకుంటూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తోందని చిటికెల వెంకటయ్య విమర్శించారు. ప్రభుత్వానికి దమ్ముంటే ఈ పథకం అమలులో ఎవరి వాటా ఎంతో తేల్చి చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. రేషన్ సరఫరా షాపుల వద్ద ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలు ప్రజలకు అందుబాటులో ఉంచాలని వెంకటయ్య సవాల్ విసిరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర ప్రభుత్వ పథకాలను రాష్ట్ర ప్రభుత్వ పథకాలుగా గొప్పలు చెప్పుకుంటూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆయన విమర్శించారు.

# హెచ్ సీ యూ భూముల వేలాన్ని వెంటనే నిలిపి వేయాలి



కూకట్పల్లి ఏప్రిల్ 1,(నగర నిజం ప్రతినిధి) :ప్రభుత్వం ఆదాయం కోసం విద్యార్థుల భవిష్యత్తు ఆగం చేయొద్దుహెచ్ సి యు ప్రతిష్ట ను దెబ్బ తీసేలా కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రలు, కాంగ్రెస్ ప్రభుత్వం తీరుపై భారాస సీనియర్ నేత మండిపాటుతెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం తీరుపై బిఆర్ఎస్వి సీనియర్‌నేత వి.అశ్వంత్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వభూములను అమ్మకానికి పెట్టేందుకు కుట్రలు పన్నుతుండటంపైమండిపడ్డారు. హెచ్ సీ యూ భూములను అమ్మాలని చూడటంఅన్యాయమని ధ్వజమెత్తారు. వర్సిటీ భూములను అమ్మాలిఅనుకోవడం దుర్మార్గం అని, భూముల అమ్మకం నిర్ణయాన్ని వెనక్కితీసుకోవాలి అన్నారు. యూనివర్సిటీ భూములను అక్రమంగాఅమ్మి సొమ్ము చేసుకోవాలనుకోవడం దారుణమన్నారు. ప్రభుత్వనిర్ణయంతో హెచ్ సీ యూ యూనివర్సిటీ ప్రాంతంలో జీవవైవిధ్యాన్ని కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. 400 ఎకరాలభూములను వేలం వేయాలని ప్రక్రియను వెంటనే నిలిపి వేయాలనిడిమాండ్ చేశారు. యూనివర్సిటీ పరిధిలోని పచ్చని చెట్లనునరికివేయడానికి ప్రభుత్వం పాల్పడటం కరెక్ట్ కాదన్నారు. ఆదివారం వర్సిటీ ప్రాగణంలోజేసీబీలతో చెట్లను కూల్చివేసి నేలను చదును చేసేందుకు పాల్పడ్డారని, అడ్డు వచ్చిన విద్యార్థులపై ఇష్టారాజ్యంగా దాడులు చేయడంపై వి. అశ్వంత్ కుమార్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.విద్యార్థులతో ఆటలు ఆడోద్దని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. పోలీసుల ద్వారా భయ పెట్టాలనిచూస్తున్నారని అన్నారు. ప్రతిష్టాత్మకమైన సెంట్రల్ యూనివర్సిటీని కాంగ్రెస్ ప్రభుత్వం భ్రష్టుపట్టించాలనే కుట్రలు పన్నుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. యూనివర్సిటీ భూములను వేలంవేయడం ఉన్న భూములను లాక్కోవడం అన్యాయమని ప్రశ్నించినందుకు విద్యార్థులపై చేసేదాష్టీకం ఇది. విద్యార్థుల పై దాడి చేయడం క్రూరత్వానికి నిదర్శనం అని మండిపడ్డారు. అడ్డగోలుగా హామీలు ఇచ్చి అవి నెరవేర్చలేక భూములను అమ్మి సొమ్ము చేసుకుందామనిచూస్తుంది అని, ఈ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం సిగ్గుచేటు అని అన్నారు. 400 ఎకరాలనువేలం వేయాలనుకునే నిర్ణయాన్ని వెంటనే నిలిపివేయాలని, లేదంటే పోరాటాన్ని ఉధృతంచేస్తామని వి. అశ్వంత్ కుమార్ హెచ్చరించారు.

# తెలంగాణ రాష్ట్ర సీఎం ఆదేశాల మేరకు రేషన్ దుకాణం ద్వారా సన్న బియ్యం పంపిణీ



కూకట్పల్లి ఏప్రిల్ 01,(నగర నిజం ప్రతినిధి నగేష్) :కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రజల ఆరోగ్యాన్ని సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రజలకు రేషన్ దుకాణాల ద్వారా పౌష్టిక విలువలు కలిగిన సన్న బియ్యం పంపిణీని రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం రోజు ప్రారంభించారు.కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి స్ఫూర్తితో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హరివర్ధన్ రెడ్డి, సూచన మేరకు కూకట్పల్లి నియోజకవర్గంలోని 114 కెపిహెచ్బి డివిజన్ లో అధ్యక్షులు తమ్మినేని ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో కూకట్పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొని తెలంగాణ రాష్ట్ర సీఎం ఆదేశాల ప్రకారం రేషన్ దుకాణం ద్వారా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. గత పది సంవత్సరాల్లో ఒక రేషన్ కార్డు కూడా ఇవ్వని ఆనాటి (టిఆర్ఎస్ నిన్నటి బిఆర్ఎస్ రేపటి విఆర్ఎస్ పార్టీ) అని మాట్లాడడం జరిగింది, కాంగ్రెస్ పార్టీ అంటే గరీబి హటావో అనే బాటలో నడుస్తుంది. గతంలో స్వర్గీయ మాజీ ప్రధాని ఇందిరాగాంధీ రోటి కపడ ఔర్ మకాన్ అనే నినాదం మీద కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు పేదల పట్ల వెన్నుదన్నుగా ఉంటుందని కొని ఆడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కంటెస్టెడ్ ఎమ్మెల్యే బండారగల్ల సంజీవ రావు, డివిజన్ అధ్యక్షులు తమ్మినేని ప్రవీణ్ కుమార్, ఫణీంద్ర కుమార్, బి, బ్లాక్ అధ్యక్షురాలు సంధ్య, రేష్మ, యమునా, దేవ సహాయం రవి, కొమ్ము బాబు, రాజు ముదిరాజ్, శ్రీధర్ చారి, రామకృష్ణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు మహిళ నాయకురాలు యూత్ కాంగ్రెస్‌నాయకులు భారీ ఎత్తున పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

# మల్ రెడ్డి రంగారెడ్డికి మంత్రి పదవి ఇవ్వాల్సిందే..

- ఎమ్మెల్యే మల్ రెడ్డి సేవలను కాంగ్రెస్ అధిష్టానం గుర్తించాలి
- రంగారెడ్డి జిల్లా అభివృద్ధి మల్ రెడ్డి రంగారెడ్డితోనే సాధ్యం
- మంత్రి పదవి కేటాయించి జిల్లా ప్రజల ఆకాంక్షను నెరవేర్చాలి
- ఎంఆర్ఆర్ యువసేన నాయకులు యాచారం శివ



ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 1 ( నగరనిజం ) : ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి మంత్రి పదవి కేటాయించాల్సిందేనని ఎంఆర్ఆర్ యువసేన నాయకులు యాచారం శివ కాంగ్రెస్ అధిష్టానాన్ని కోరారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ... పదేళ్ళ బీఆర్ఎస్ హయాంలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని అన్నారు. హైదరాబాద్ నగరానికి కూత వేటు దూరంలో ఉన్నా అభివృద్ధికి ఈ ప్రాంతం ఆమడ దూరంలో ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర ఏర్పాటు అనంతరం గత పదేళ్లలో నియోజకవర్గం అభివృద్ధికి పాలకులు చొరవచూపకపోవడం సిగ్గు చేటన్నారు. స్వర్గీయ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి పాలనలో జరిగిన అభివృద్ధి మాత్రమే నేటికీ కనిపిస్తుందని చెప్పారు. గత పాలకులు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడంలో పూర్తిగా విఫలం అయ్యారని దుయ్యబట్టారు. ఇబ్రహీంపట్నం అభివృద్ధి కేవలం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డితోనే సాధ్యమని, ఆయన పట్ల విశ్వాసంతో నియోజకవర్గ ప్రజలు భారీ మెజారిటీతో విజయాన్ని కట్టబెట్టారని గుర్తు చేశారు. గత 15 సంవత్సరాలుగా కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుతున్నారని చెప్పారు. కాంగ్రెస్ అధిష్టానం దీనిని గుర్తించి వెంటనే మల్ రెడ్డి రంగారెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని డిమాండ్ చేశారు. జిల్లా నుండి మల్ రెడ్డి రంగారెడ్డికి మంత్రి పదవి కేటాయించి జిల్లా ప్రజల ఆకాంక్షను నెరవేర్చాలని కోరారు. కాంగ్రెస్ అధిష్ఠానం ఆలోచించి మంత్రిగా అవకాశం కల్పించి ఈ ప్రాంత ప్రజల ఆకాంక్షను నెరవేర్చాలని ఆయన అధిష్ఠానాన్ని కోరారు. లేదంటే ఎంఆర్ఆర్ యువసేన ఆధ్వర్యంలో గాంధీభవన్ ను ముట్టడిస్తామని తెలిపారు. త్వరలో జరగనున్న మంత్రివర్గ విస్తరణలో మల్ రెడ్డి రంగారెడ్డిని మంత్రి వర్గంలోకి తీసుకోవాలని అధిష్టానాన్ని ఆయన కోరారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల పక్షపాతి

- ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందించడమే లక్ష్యం
- కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మంకాల శేకర్ రెడ్డి



ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 1 ( నగరనిజం ) : కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల పక్షపాతి ప్రభుత్వమని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మంకాల శేకర్ రెడ్డి అన్నారు. ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందించడమే ప్రభుత్వం లక్ష్యమని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని ఎలిమినేడు గ్రామంలో గ్రామస్థులతో కలిసి ఆయన మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దేశంలో ఎక్కడా లేనివిధంగా ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టడం గర్వించదగ్గ విషయమన్నారు. పేద ప్రజల గుండె చప్పుడు మన ప్రజా ప్రభుత్వం అని అన్నారు. ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడమే మన ప్రభుత్వ ఉద్దేశ్యం అన్నారు. పేద ప్రజల కడుపు నింపాలన్నదే ప్రభుత్వ ధ్యేయమన్నారు. పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని చెప్పారు. గత ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందని ఆందోళన వ్యక్తం చేశారు. పేద ప్రజల సంక్షేమం కోసం సీఎం రేవంత్ రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నట్లు వివరించారు. అర్హులైన పేదలు సన్నబియ్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు పిట్టల యాదగిరి, కొట్టంల శ్రీశైలం, హనుమంతు రవీందర్, జంగయ్య, భాషా, గోపాల్, బీరప్ప, స్వామి, గణేష్, మహేందర్, కరుణాకర్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# పేద కుటుంబాల ఆకలి తీర్చడమే ప్రభుత్వ లక్ష్యం

- ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం
- పేదలకు వరం... రేషన్ దుకాణాల్లో సన్నబియ్యం
- సన్నబియ్యం పథకం చారిత్రాత్మక నిర్ణయం
- తాజా మాజీ కౌన్సిలర్ గ్యారాల శ్రీనివాస్ గౌడ్



ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 1 ( నగరనిజం ) : పేద కుటుంబాల ఆకలి తీర్చడమే ప్రభుత్వ లక్ష్యమని పెద్ద అంబర్పేట్ మున్సిపల్ తాజా మాజీ కౌన్సిలర్ గ్యారాల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ... రాష్ట్రంలోని ప్రతి నిరుపేద కుటుంబం కడుపునిండా భోజనం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం సన్నబియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించిందని తెలిపారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. పేదలు కడుపునిండా భోజనం చేయాలనే సదుద్దేశ్యంతో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభుత్వ నిర్ణయం ఎంతో హర్షించదగ్గ విషయమన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకున్నప్పటికి ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ సీఎం రేవంత్ రెడ్డి ముందుకు పోతున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందన్నారు. గతంలో రేషన్ దుకాణాల్లో ఇచ్చిన దొడ్డు బియ్యం పక్కదారి పడుతుండడంతో ప్రభుత్వం ఏర్పడిన వెంటనే పేదలకు సన్న బియ్యం అందించాలనే సంకల్పంతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. ప్రతి పేద కుటుంబం ఆకలికి గురి కాకుండా పోషకాహారాన్ని సమృద్ధిగా అందుకునేలా ఈ పథకం రూపొందించబడిందని తెలిపారు. పేద ప్రజలకు సన్నబియ్యం పథకాన్ని ప్రవేశపెట్టి దేశంలోనే తెలంగాణ రాష్ట్రం మొదటి స్థానంలో నిలిచిందన్నారు. పేద ప్రజలు ఆత్మ గౌరవంతో బ్రతకడానికి ఇందిరమ్మ ఇళ్లను తీసుకువచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందన్నారు. దొడ్డు బియ్యం అక్రమ రవాణాను అరికట్టేందుకు ప్రభుత్వం రేషన్ కార్డు దారులకు సన్నబియ్యం అందిస్తుందని ఇది చారిత్రాత్మక నిర్ణయమన్నారు. సన్నబియ్యాని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని పేద ప్రజలు ఆదరించాలని, అండగా నిలవాలని కోరారు. పేద ప్రజల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి వర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# సన్న బియ్యం పథకం పేదలకు వరం
## - రాష్ట్ర కాంగ్రెస్ నేత జెల్లపల్లి నరేందర్-

- శంషాబాద్ కాంగ్రెస్ అధ్యక్షుడు సంజయ్ యాదవ్ తో కలిసి సాతంరాయి లో సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించిన నరేందర్








(నగరనిజం ప్రతినిధి):రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సన్న బియ్యం పథకం పేద ప్రజలకు వరం లాంటిదని రాష్ట్ర కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు నరేందర్ పేర్కొన్నారు. దేశంలో మరే రాష్ట్రంలో లేని విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేద ప్రజల కడుపు నింపడానికి సన్న బియ్యంతో రేషన్ పథకాన్ని ప్రారంభించడం అభినందనీయమన్నారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని సాతంరాయి రేషన్ షాప్ దుకాణం లో సన్న బియ్యం పంపిణీ పథకాన్ని పీసీసీ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు జెల్లపల్లి నరేందర్, శంషాబాద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సంజయ్ యాదవ్ మంగళవారం నాడు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన నరేందర్.... పేద ప్రజల ఆకలి తీర్చడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనూహ్య రీతిలో సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించారని గుర్తు చేశారు. రేషన్ బియ్యం సామాన్య మధ్యతరగతి ప్రజలకు ఉపయోగం లేకుండా పోయిందని నరేందర్ వాపోయారు. చాలామంది ప్రతి నెలా రేషన్ డీలర్ల వద్ద నుండి బియ్యాన్ని తీసుకొని వేరొకరికి అమ్ముకుంటున్నారని, దీని ఫలితంగా రాష్ట్రంలో బియ్యం మాఫియా రెచ్చిపోతోందని నరేందర్ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో పేద ప్రజల ఆకలి తీర్చడమే లక్ష్యంగా పెట్టుకొని దేశంలో మరే రాష్ట్రంలో లేని విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణలో పేద ప్రజలకు రేషన్ పంపిణీ ద్వారా సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించడం చారిత్రక ఘట్టమన్నారు. రేషన్ షాపుల్లో సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించడంతో పేద ప్రజల కళ్ళల్లో ఆనందం వెల్లివిరిస్తోందని జెల్లపల్లి నరేందర్ అభిప్రాయపడ్డారు. తెలంగాణ రాష్ట్రంలో సన్న బియ్యం పథకం ప్రారంభంతో బియ్యం మాఫియా ఆగడాలకు అడ్డుకట్ట పడిందన్నారు. సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించడంతో రాష్ట్రవ్యాప్తంగా పేద ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారని నరేందర్ చెప్పారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సంజయ్ యాదవ్, శాతం రాయ్ మాజీ ఉప సర్పంచ్ చందర్ నాయక్, మల్లేష్, ప్రసాద్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ వైశ్య యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కొత్తపేట అష్టలక్ష్మి ఆలయంలో శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది పంచాంగ శ్రవణ కార్యక్రమం



కొత్తపేట /నగరనిజం :తెలుగు నూతన సంవత్సర ఉగాది పండుగ సందర్భంగా హైదరాబాద్ వైశ్య యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కొత్తపేట అష్టలక్ష్మి ఆలయంలో శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది పంచాంగ శ్రవణ కార్యక్రమం ఘనంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హైదరాబాద్ వైశ్య యూత్ అసోసియేషన్ పూర్వ అధ్యక్షులు దండు రాజు,గౌరవ అతిథిగా అష్టలక్ష్మి ఆలయ చైర్మన్ సురేష్ కుమార్ సోమ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధర్మ ప్రచారం సాంస్కృతిక పరిరక్షణ, వైదిక విజ్ఞానాన్ని, సనాతన సాంప్రదాయాలను భావి తరాలకు అందించాలనే కాంక్షతో కృషి చేస్తున్న హైదరాబాద్ వైశ్య యూత్ అసోసియేషన్ సభ్యులను అభినందించారు.హైదరాబాద్ వైశ్య యూత్ అసోసియేషన్ పంచాంగం యొక్క గొప్ప ప్రారంభోత్సవం సాంప్రదాయ వైబ్‌లతో మరియు సభ్యులకు దర్శనం,తరువాత ప్రసాద వితారణ జరిగింది.ఈ కార్యక్రమంలో హైదరాబాదు వైశ్య యూత్ అసోసియేషన్ అధ్యక్షులు దేవేందర్ సముద్రాల, ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ దైత,కోశాధికారి బాల వంశీకృష్ణ జిల్లా, హైదరాబాద్ వైశ్య యూత్ అసోసియేషన్ 2024-2025 అధ్యక్షులు నరేష్ గుప్త మాడిశెట్టి, ప్రధాన కార్యదర్శి నాగార్జున అలగెందుల,కోశాధికారి ఉదయ్ భాస్కర్ సరాబు,ప్రాజెక్టు అడ్వైజర్స్ శరత్ చంద్ర బొగ్గారపు,అరవింద్ గుడిశెట్టి,వెంకటేష్ శేరి ప్రాజెక్టు చైర్మన్స్ వినీత్ ఉప్పల,విష్ణు నార్ల,సందీప్ చొక్కారపు ప్రాజెక్టు కో ఆర్డినేటర్స్ సంతోష్ సముద్రాల, సందీప్ మోటూరి,శివకృష్ణ పంపాటి,ప్రశాంత్ నాగుబండి, నరేష్ గట్టు వీరితో పాటు నల్ల సంతోష్ కుమార్,భాశెట్టి శ్రీనివాస్,వరుణ్ బొగ్గారపు,సెక్రటరీ వంశీకృష్ణ ,సారబాబు, తదితరులు పాల్గొన్నారు.




# ఆది జాంబావ విగ్రహ భూమి పూజకు ఆహ్వానం



రాంనగర్/నగరనిజం: శ్రీ ఆది జాంబవ సమాజా సేవా సమితి వ్యస్థాపక ప్రధానకార్యదర్శి ఆముదాలపల్లి వెంకటనర్సింహా ఆధ్వర్యంలో రాంనగర్ లో ప్రముఖ జాతీయవాది చరిత్ర పరిశోధకులు శ్రీ పి మదన్ గుప్తాని వారి నివాసంలో కలిసి ఏప్రిల్ 18న శ్రీశైలం దగ్గర ఉన్న దోర్నాల వద్ద ఏర్పాటు చేస్తున్న ఆది జాంబావ విగ్రహ భూమి పూజ కార్యక్రమం మరియు రామాయణం రచయిత్రి మొల్లమాంబ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రావాలని వారిని ఆహ్వానించడం మరియు సలహాలు తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఆర్ఎస్ఎస్ నాయకులు వి. లింగయ్య , బిజెపి రంగారెడ్డి జిల్లా నాయకులు పొరంద మహేష్ జాంబవ,బలిజపల్లి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ హైకోర్టు బార్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడు అనుమల జగన్‌ను కలిసిన బొడ్డు బిక్షపతి గౌడ్



హైదరాబాద్ / నగరనిజం : తెలంగాణ హైకోర్టు బార్ అసోసియేషన్ నూతన అధ్యక్షులు అనుమల జగన్ ను తన ఛాంబర్ లో కలసి శుభాకాంక్షలు తెల్పిన బొడ్డు బిక్షపతి గౌడ్ అధ్యక్షులు హయత్నగర్ కోర్టు బార్ అసోసియేషన్ మరియు టీపీసీసీ లీగల్ సెల్ రంగారెడ్డి జిల్లా చైర్మన్, ప్రధాన కార్యదర్శి నందుటి సంతోష్ కుమార్ గౌడ్, సహాయ కార్యదర్శి బండి నరేష్, గ్రంధాలయ కార్యదర్శి మేకల సతీష్, కార్యనిర్వాహక సభ్యుడు సింగపంగు రాజేష్. ఈ సందర్బంగా బొడ్డు బిక్షపతి గౌడ్ మాట్లాడుతూ హైకోర్టు అభివృద్ధి కి మరియు హైకోర్టు నూతన భవనం శంకుస్థాపన కు నూతన అధ్యక్షులు అనుమల జగన్ అహర్నిశలు కృషి చేస్తారని, యువకుడు మరియు ఉత్సవాహంతుడు అయినటువంటి నూతన అధ్యక్షుడు ముందు ముందు మరెన్నో పెద్ద పదవులను అధిరోహించాలని కోరుకుంటున్నామని తెలియచేయడం జరిగింది.

# బండపల్లి గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్ లో మొదటి విజేత గెలుచుకున్న జై శ్రీరామ్ జట్టు కెప్టెన్ : మినిగా బ్రహ్మ నాయుడు




మొదటి విజేత జై శ్రీరామ్

వనపర్తి జిల్లా : నగర నిజం ఏప్రిల్ 2(ప్రతినిధి ఎర్రమను బాలరాజు) మండలంలోని బండపల్లి గ్రామంలో ఉగాది పండుగ సందర్భంగా క్రికెట్ ప్రీమియర్ లీగల్ సీజన్ 3 ఇందులో ఎనిమిది జట్లు అడగ క్రికెట్ కు మొదటి దాత మాజీ ఎంపిటిసి ప్రేమ్ కుమార్ నాయుడు10,000, ఇవ్వడం జరిగింది. రెండవ బహుమతి యుగంధర్ నాయుడు కుమార్5000, ఇవ్వడం జరిగింది.వెంకట్ నాయుడు 100 మంది క్రికెటర్స్ కు టీషర్ట్స్ సాసర్ పంపిణీ చేశారు , ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ క్రీడలను అలపర్చుకోవాలి క్రీడలో ఆరోగ్యానికి మంచివి అని అన్నారు. అందరూ స్నేహభావంతో కలిగి ఉండాలని వారు కోరారు. ఇందులో భాగంగా మొదటి విజేత జైశ్రీరామ్ కెప్టెన్ బ్రహ్మ టీం మొదటి విజేతగా గెలుపొందారు.. రెండో విజేత కెప్టెన్ విష్ణు మూర్తి నాయుడు, టీం గెలుపొందారు. ఇరువురికి బహుమతులు దాతలు అందజేశారు. ఆర్గనైజేషన్ వెంకటేష్, శివకృష్ణ, రమేష్, సురేష్ కురుమూర్తి, క్రికెట్ జట్లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చకచకంగా పని చేశారు.



రెండో విజేత శ్రీ కృష్ణ జట్టు

# కమిషన్ల కోసం హెచ్.సి.యు భూములు అమ్ముతున్న ముఖ్యమంత్రి : డా. వై. రాజ్ కుమార్



గచ్చిబౌలి/నగర నిజం: గచ్చిబౌలి హెచ్. సి. యు లోని 400 ఎకరాల భూమిని అమ్మి ఈ నెల వెల్లదీస్తావు, మరి వచ్చే నెల ఇంకేమమ్ముతావని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని బిజెపి నగర కార్యవర్గ సభ్యులు డా. వై. రాజ్ కుమార్ ఎద్దేవా చేశారు. కాంక్రీట్ జంగిల్ అయిన నగరంలో పచ్చని చెట్లు, వన్యప్రాణాలు నివాసాలను కూల్చి ఆ మాత్రం ఆక్సిజన్ కూడా అందకుండా చేస్తావా అని ముఖ్యమంత్రిని సూటిగా ప్రశ్నించారు. నగరంలో వాతావరణం ప్రతి ఏటా ఒక డిగ్రీ పెరుగుతూ పోతుందని, దాన్ని తగ్గించే విధంగా ఆలోచన చేయాలన్నారు. అభివృద్ధి సాకుతో కమిషన్ల కోసం ప్రభుత్వ భూములు అమ్ముకోవడం సిగ్గుచేటని అన్నారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# ధర్మాగా చెరువు స్థలం కబ్జా

**– కళ్లు మూసుకున్న అధికారులు**
**లంచాలు పుచ్చుకొని మౌనం పాటిస్తున్న అధికారులపై గ్రామస్తుల ఆరోపణ**
**– వరుస సెలవులను ఆసరాగా చేసుకొని నిర్మాణం పూర్తి చేసి రంగులు వేసుకొన్న కబ్జాదారులు**



శేరిలింగంపల్లి/ నగరనిజం న్యూస్: చెరువులు, కుంటలను కాపాడుతామని ఎంతో అర్భాట%శీ%గా ప్రారంభించిన హైడ్రాకు తాజాగా జరుగుతున్న కబ్జాల విషయం తెలియయడం లేదు అంటే ఎవరు నమ్మరు. ఎందుకంటే ప్రభుత్వం లో పనిచేస్తున్న అధికారులకు రాష్టం లోని అన్ని ప్రాంతాలు, వ్యవస్థలు, వివిధ శాఖలకు సంబందించిన వివరాలు అధికారుల వద్ద ఉంటాయి. కానీ ఎవరైనా అడిగితే మాత్రం తెలియదు, అవునా చూస్తాము అంటారు. శేరిలింగంపల్లి మండల పరిధిలోనీ మక్త మహబూబ్ పేట్ లోని పెద్ద కుంట చెరువు 121 సర్వే నెంబర్ లో గల చెరువు స్థలం లో దాదాపు 300 గజాల కు పైగా ఉన్న స్థలాన్ని కబ్జా చేసి, మక్త గ్రామానికి చెందిన మరో నాయకున్ని అడ్డం పెట్టుకొని పెద్ద రేకుల రూమ్ కట్టి, చుట్టూ ప్రహరీ గోడ నిర్మించాడు. ఎక్కడ కబ్జా జరిగినా వెంటనే చర్యలు తీసుకొనే అధికారులను డబ్బు కట్టలతో చర్యలు తీసుకోకుండా ఉన్నారు. కబ్జా దారులు నాయకుల అండదండలతో అధికారులు చర్యలు తీసుకోకుండా అడ్డుకట్ట వేసి యదేచ్ఛగా కబ్జా స్థలం లో నిర్మాణం పూర్తి చేశారు. వరుస సెలవులు రావడం తో కూడా కబ్జా దారులకు కల్సివచ్చింది. వెంట వెంటనే నిర్మాణం పూర్తి చేసి రంగులు వేసి పాత నిర్మాణాల్లో కలిపేసే ప్రయత్నం చేసి అధికారుల కళ్ళకు గంతలు కట్టారు.

### ఎక్కడ సుందరి కరణ ?

నగరం లోని చెరువులను సుందరీకరిస్తామని చెప్పి ఇటీవల ఓ సంస్థకు సుందరీ కరణ పనులు అప్పగించారు. ఇదే అధనుగా భావించిన కబ్జా దారులు తమ అక్రమ నిర్మాణాన్ని సుందరీకారణ పేరుతో సు%శీ%దరికరించుకున్నారు. సుందరి కరణ పేరుతో కబ్జాలను ప్రోత్సహిస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఈ విషయం ఇరిగేషన్, టౌన్ ప్లానింగ్ అధికారులకు తెలుసనీ అందరిని డబ్బులతో మ్యానేజ్ చేసి, అందరికి వాటాలు ఇచ్చి కబ్జా చేశారనీ, ఈ విషయం లో అన్ని శాఖల అధికారులు తమకే అనుకూలంగా ఉన్నారని సదరు కబ్జా దారులు చెప్పుకోవడంలో అర్థం ఏంటో వారికే తెలియాలని పేర్కొన్నారు. అన్ని శాఖల అధికారులు కల్సి కబ్జా స్థలాన్ని కాపాడాలని పర్యావరణ వేత్తలు కోరుతున్నారు.

### పత్తా లేని హైడ్రా...

చెరువులను కుంటలను కాపాడుతామని కొన్నాళ్ళు హడావిడి చేసి ఇప్పుడు సైలెంట్ అయ్యారు. నీటి వనరులు పెంచడం కోసం ఏర్పాటైన హైడ్రా ఎక్కడా అని ఇరిగేషన్ అధికారులు చెరువును కాపాడడం కోసం ఎలాంటి చర్యలు తీసుకోక పోవడం లో ఆంతర్యం ఏమిటనీ గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. అధికారులకు తెలిసే జరుగుతుందనీ, అందుకే హైడ్రా అధికారులు పత్తా లేకుండా పోయారనీ వారు ఆరోపిస్తున్నారు.

### కాపాడాల్సిన అధికారులే

చెరువులు, కుంటలను కబ్జా దారుల నుండి కాపాడాల్సింది, పోయి ఏమి తెలియనట్లు చూసి చూడనట్లు వదిలేశారు. చెరువును సుందరికరించాల్సింది పోయి కబ్జా దారులను వదిలేస్తున్నారనే ఆరోపణలున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి కబ్జా స్థలాన్ని కాపాడి కబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకోవాలనీ పర్యావరణ వేత్తలు కోరుతున్నారు.

# బెల్ట్ షాపులను బందు చేయండి
## బి.ఎస్.పి రాష్ట్ర నాయకులు ఇబ్రహీంశేఖర్





బడంగ్పేట్ ఏప్రిల్ 1 (నగరనిజం) : బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అన్ని రాజకీయ పార్టీలు, కుల సంఘాలు బెల్ట్ షాపులను మూసివేయడానికి, గంజాయిని నిర్మూలించడానికి ఏకగ్రీవ తీర్మానం చేయాలని మీడియా సమావేశం నిర్వహించారు. బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మాజీ మేయర్ బిఎస్పీ రాష్ట్ర నాయకులు ఇబ్రహీం శేఖర్ ఆధ్వర్యంలోబాలాపూర్ గ్రామంలో, బెల్ట్ షాపులు బంద్ చేయాలని, గంజాయి లేకుండా చెయ్యాలని గ్రామంలో ఉన్న అన్ని రాజకీయ పార్టీలు, కుల సంఘాలు వ్యతిరేకంగా నడుస్తున ఈ రెండింటిని గ్రామ పరిదిలో బంద్ చెయ్యాలని ఏకగ్రీవ తీర్మానం చేసామని వారు తెలిపారు.

### హాస్పిటల్లో అంబులెన్స్ మాదిరిగా

24/7, 24 గంలు గ్రామంలో బెల్ట్ షాపులో మందు లభించడం ద్వారా, పనిచెయుడానికి వెళ్ళేవారు ఉదయాన్ని నే ముందు సేవించడం ద్వారా, జీవన ఆధారమైన "పని"కి వెళ్ళకుండా వీటికి అలవాటై బానిసలుగా మారి ఆరోగ్యపరంగా, ఆర్థికపరంగా క్షీణించి, కుటుంబంలో ఇబ్బందులు ఏర్పడి, చివరకు అన్ని రకాలుగా నష్టములు ప్రాణాలు పోగొట్టుకునే పరిస్థితి రావడం వయస్సు రీత్యా పెద్దవయసువారు కూడా మందు అందుబాటులో ఉండటం వలన, వారు కూడ నిరంతరం మందు త్రాగడం వలన వారు కుడా ఆరోగ్యపరంగా నష్టపోయ్ని, కుటుంబాన్ని ఆర్థిక- ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆయన ఆవేదన చెందారు. ఇదే కాకుండా మందు విపరీతంగా తీసుకోవడం వలనవారు వావి వరసలు లేకుండా అత్యాచారాలు చేసే స్థాయికి ఈ వ్యసనాలు కారణమవుతాయి. గంజాయి తీసుకోవడం వలన మగవారు రాక్షసత్వానికి కారణమవుతున్నారు అనడానికి మనకు మీడియా ద్వారా అన్ని విషయాలు తెలుస్తున్నాయి. కావున దీనిలో భాగంగా మహబూబ్నగర్ జిల్లా భూత్పూర్ గ్రామానికి చెందిన మహిళ నాగర్ కర్నూలు జిల్లా. ఊరుకొండ పేట గ్రామంలో మహిళ తమ సమీప బంధువుతో కలిసి ఊరుకొండ పేట గ్రామంలోని ఆంజనేయ స్వామి గుడికి దర్శనానికి రావడం జరిగింది. అనంతరం రాత్రివేళలో బహిర్భూమికి వెళ్లిన మహిళను గుడిలో పనిచేస్తున్న ఒక వ్యక్తి చూసి స్నేహితులకు ఫోన్ చేసి అక్కడికి రప్పించాడు అనంత కొంతమంది దుండగులు ఆ మహిళకు కాపలా ఉన్న బంధువును చెట్టు కట్టేసి ఆ మహిళను కిరాతకంగా అత్యాచారం చేశారు సదరు మహిళ దాహం వేస్తుందని అడగగా ఆ మహిళ కు దుండగులు మూత్రం తాగించిన ఘటన మనకు తెలిసిందే అలాంటి దుండగులను శిక్షించి మహిళకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఇలాంటి సంఘటనలు జరగకుండా బాలాపూర్ గ్రామంలో బెల్ట్ షాపులను, గంజాయి అమ్ముతున్న వారిని బంధు చేయాలని ఏకగ్రీవ తీర్మానం చేశాము అలాగే బడంగ్ పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న అన్ని గ్రామాలలో ఇలాంటి తీర్మానాలు చేసి ప్రజల ఆరోగ్యాలు మహిళల మాన ప్రాణాలు కాపాడాలని ఈ విషయంలో పోలీసులు కఠినంగా వ్యవహరించాలని ఆయన కోరారు.

# సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక కార్పొరేటర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి





దిల్సుక్నగర్ ఏప్రిల్ 1 ( నగరనిజం) లింగోజిగూడ డివిజన్ లో రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి తో కలిసి పలు రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన కార్పొరేటర్ దరిపల్లి రాజశేఖర్ రెడ్డి. సీఎం రేవంత్ రెడ్డి,మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా దేశంలో ఎక్కడా లేనివిధంగా పేద ప్రజల సన్న బియ్యం కార్యక్రమాన్ని మొదలుపెట్టిందని ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి ఆనందం వ్యక్తం చేశారు. సన్న బియ్యం తీసుకుంటున్న లబ్ధిదారులు సీఎం రేవంత్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు. సన్న బియ్యం పథకాన్ని నిరంతరం కొనసాగించాలని పేద ప్రజలు సీఎం రేవంత్ రెడ్డికి కోరారు. గతంలో దొడ్డు బియ్యం ప్రభుత్వాలు సరఫరా చేస్తున్నప్పుడు పేద ప్రజలు తినలేక అమ్ముకునే వారని ఇప్పుడు సంతోషంగా కుటుంబం మొత్తం కలిసి తినే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి తెలిపారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామని చరిత్రలో నిలిచిపోయే విధంగా ప్రజా పాలనలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమం లో గడ్డన్న వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నంద్యాల జైపాల్ రెడ్డి, కందికంటి శ్రీధర్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మహిళా నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

# సన్న బియ్యం ప్రతి పేదవాడి గడపలో ఆనందం

**సీఎం రేవంత్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపిన లబ్ధిదారులు**

**సన్న బియ్యం తో వంట చేసి కార్పొరేటర్ కు వడ్డించిన వడ్డెర బస్తీ కి చెందిన రాజు సరిత**



దిల్సుక్నగర్ ఏప్రిల్ 1 (నగరలినిజం) రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన సన్న బియ్యం లబ్ధిదారులు తీసుకొని తమ ఆనందం వ్యక్తం చేస్తున్నారు. సన్న బియ్యం తీసుకొని వాటితో భోజనం తయారు చేసి వడ్డెర బస్తికి చెందిన రాజు,సరిత దంపతులు స్థానిక కార్పొరేటర్ దరిపల్లి రాజశేఖర్ రెడ్డి ఆహ్వానించి వడ్డించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకువచ్చిన సన్న బియ్యం పథకం ప్రతి పేదవాడి మూడు పూటల అన్నం తినగలుగుతారని లబ్ధిదారులు సరిత రాజు తన ఆనందాన్ని వ్యక్తం చేసింది. ప్రతి పేదవాడికి కాంగ్రెస్ ప్రభుత్వం ఏదో రకంగా సంక్షేమ ఫలాలను అందిస్తుందని కార్పొరేటర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి ఆనందం వ్యక్తం చేశారు. సన్న బియ్యం తో ప్రతి పేదవాడి కళ్ళల్లో ఆనందం చూడగలుగుతున్నామని ఇది ప్రజా ప్రభుత్వం,ప్రజా పాలన ప్రభుత్వమని పేదవారిని ఆదుకోవడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆ విధంగా తమ ప్రభుత్వం ముందుకు వెళుతుందని రాజశేఖర్ రెడ్డి తెలిపారు. దేశం గర్వించదగ్గ పథకాన్ని తీసుకువచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి కి ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.

# ప్రజల కోసం పనిచేసే ప్రభుత్వం కాంగ్రెస్
## కొత్తగూడ గ్రామంలో సన్న బియ్యం పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు



కందుకూరు,ఏప్రిల్ 1(నగర నిజం) :ప్రజల కోసం సేవ చేసేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి బొక్క భూపాల్ రెడ్డి కొత్తగూడ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొక్క సంజీవరెడ్డి లో పేర్కొన్నారు మంగళవారం కందుకూరు మండల పరిధిలోని కొత్తగూడ గ్రామంలోనీ చౌక ధరల దుకాణంలో నూతన,పాత రేషన్ లబ్ధిదారులకు రేషన్ డీలర్ బొక్క వీణ బాల్ రెడ్డిలతో కలిసి స్థానిక కాంగ్రెస్ నాయకులు సన్నబియ్యాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి బొక్క భూపాల్ రెడ్డి,కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులు బొక్క సంజీవరెడ్డిలు మాట్లాడుతూ,ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్నటువంటి లబ్ధిదారులకు సైతం నూతన రేషన్ కార్డులు వచ్చాయని వారికి సైతం సన్న బియ్యం అందజేయడం జరుగుతుందని వారు పేర్కొన్నారు. ఎన్నికల ముందు రేవంత్ రెడ్డి ఇచ్చిన ఆరు గ్యారంటీల హామీల్లో భాగంగా మంగళవారం కొత్తగూడ లో బియ్యం పంపిణీ ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ పథకాన్ని ప్రతి రేషన్ కార్డు లబ్ధిదారులు సద్వినియోగపర్చుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సౌడపు శేఖర్ గౌడ్,బొక్క దామోదర్ రెడ్డి,కుమ్మరి కృష్ణయ్య,కుమ్మరి అంజయ్య,ఎండి ఖదీర్,బొక్క నరేందర్ రెడ్డి,బొక్క హనుమంత్ రెడ్డి,సౌడపుశంకర్ గౌడ్,అందుగుల సత్యనారాయణ,సరికొండ జగన్,బోక్క హంసమ్మ,గట్టు రాజమ్మ,మర్రి సుశీల,గుమ్మడి యాదమ్మ పసలకాడి జ్యోతి,మండల రజిత తదితరులు పాల్గొన్నారు.

నగరనిజం



# ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం కందుకూరు మండలం మాజీ ఎంపీపీ శమంత ప్రభాకర్ రెడ్డి



కందుకూరు,ఏప్రిల్ 1(నగర నిజం) : ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం కందుకూరు మండలం మాజీ ఎంపీపీ శమంత ప్రభాకర్ రెడ్డి అన్నారు.మహేశ్వరం నియోజవర్గం ఇన్చార్జి కిచ్చన్న గారిలక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు కందుకూరు మండలం నేదునూరు,మన్నెగూడలో మంగళవారం సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈకార్యక్రమంలో కందుకూరు మండల కో–ఆర్డినేటర్ ఎండి.అఫ్జల్ బేగ్,మహేశ్వరం మార్కెట్ కమిటీ డైరెక్టర్ అంకగల్ల పుష్పదర్శన్,సింగిల్ విండో డైరెక్టర్ సాద పాండురంగారెడ్డి,చెన్నకేశవుల స్వామి గుడి ఆలయం చైర్మన్ కళ్యాణ్ కార్ రూప్ చందర్,గ్రామ అధ్యక్షులు బొర్ర సురేష్ ,కిసాన్ సెల్ అధ్యక్షులు గంగుల సురేందర్ రెడ్డి,మాజీ ఉపసర్పంచ్ బుడ్డిరుపు శ్రీనివాస్,మాజీ ఎంపీటీసీ ఉన్ని వెంకటయ్య,మాజీ వార్డ్ సభ్యులు ఎగిరి శెట్టి నరసింహ,ఇందిరమ్మ కమిటీ డైరెక్టర్లు అంకగల బాలయ్య,గడిగే రాములు,నీరటి నాగరాజు,వరికుప్పల బాబు,మాధవరెడ్డి, అంకగల సంజీవ,మిద్ద యాదయ్య, దేవరకొండ రాములు,మరల రాములు, అంకగాల జగన్,ఎండి సద్దాం,ఎస్.రాములు, కే మహేష్,పాండు,శ్రీరాములు,రవి,శంకర్, శ్రీశైలం,శివశంకర్,కృష్ణ నాయక్,ఏ.కుమార్, జి.వెంకటేష్,అంకగల రాకేష్,దర్శన్, జంగయ్య,మహిళలు పాల్గొన్నారు.

# కటికపల్లిలో సన్నబియ్యం పంపిణి ప్రారంభించిన నాయకులు



కందుకూరు,ఏప్రిల్ 1 (నగరనిజం) : కందుకూరు మండల పరిధిలోని కటికపల్లి గ్రామంలో మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం హోట్టాసంగా ప్రారంభించిన సన్న బియ్యం కార్యక్రమం పంపిణీ స్థానిక కాంగ్రెస్ నాయకులు ప్రారంభించారు.ఈ సందర్భంగా కందుకూరు మండల ఐఎన్టియుసి అధ్యక్షుడు నూకం సురేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ?కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ ప్రజాసేవలో నిమగ్నమై ఉందని ఆయన తెలిపారు ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో పేద ప్రజలకు సన్నబియ్యం అందజేసి వారి కడుపులను నింపేందుకు కృషి చేస్తున్నందుకు ఆయన ప్రభుత్వానికి అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు ప్రతిపక్షాలు ఎన్ని విమర్శలు చేసినా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎవరికి తలోగ్గకుండా అన్ని హామీలను నెరవేరుస్తున్నారని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డీలర్ లక్ష్మీనారాయణ,బూడిది రవీందర్,మెకం సురేందర్,కాలువ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# బాబు జగ్జీవన్రామ్ ఉత్సవాలకు రావాలంటూ ఆహ్వానం

## మంద కృష్ణమాదిగకు ఆహ్వానాన్ని అందజేస్తున్న తార్నాక మాదిగ సంఘాల నాయకులు.



లాలాపేట /నగరనిజం : తార్నాక డివిజన్కు చెందిన మాదిగ సంఘాల నాయకులు మంగళవారం ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణమాదిగను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ నెల 5న తార్నాక డివిజన్ శాంతినగర్లో నిర్వహింతలపెట్టిన దేశ మాజీ ఉప ప్రధాని డా. బాబు జగ్జీవన్రామ్ జయంతి (సమతా దివస్) ఉత్సవాలకు రావాలంటూ ఆయనకు ఆహ్వానాన్ని అందజేశారు. శాంతినగర్ చౌరస్తాలో సాయంత్రం 6 గంటలకు జయంతి వేడుకలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కావునా అందరూ పాల్గొని విజయవంతం చేయాలనీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాదిగ సంఘాల నాయకులు ముత్యాల గీతా దయాకర్రావు, అనసూయమ్మ, మణెమ్మ, వీరబాబు, మహేశ్, కుమార్తోను,మల్లికార్జున్, ప్రభాకర్, యాదగిరి తదితరులున్నారు.

# సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన రాష్ట్ర ప్రభుత్వం



రాయికోడ్ /నగరనిజం: రాష్ట్రవ్యాప్తంగా పేద ప్రజలకు మూడుపూటలా పోషకాహార భద్రత అందించేందుకు తెలంగాణ ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించింది. హుజూర్ నగర్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ పథకాన్ని ప్రారంభించారు. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశాల మేరకు ఆందోల్ నియోజకవర్గం రాయికోడ్ మండల కేంద్రంలోని రేషన్ షాప్లో మంగళవారం ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రాయికోడ్ మాజీ సర్పంచ్ కేదార్ పటేల్ మాట్లాడుతూ, ఒకప్పుడు తెల్లన్నం పండగ పూటకే పరిమితమై ఉండేదని, ఇప్పుడు ప్రతి పేదవాడికి మూడుపూటలా అన్నం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ముందుకొచ్చిందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ కేదార్నాథ్ పటేల్, వీరబద్దేశ్వర టెంపుల్ చైర్మన్ కులకర్ణి సతీష్ పంతులు, రాయికోడ్ మార్కెట్ వైస్ చైర్మన్ వినయ్ కుమార్, మాజీ మార్కెట్ చైర్మన్ యేసయ్య, సంగమేశ్ పటేల్, జ్ఞానయ్య, యువ నాయకులు వెంకటేష్, రాజు, లక్ష్మణ్, శివ, యాదుల్, డీలర్లు సూర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ పండుగను ఆనందోత్సాహాలతో నిర్వహించారు...



రాయికోడ్ /నగరనిజం: సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం పాంప్పాడు గ్రామంలో సోమవారం రంజాన్ పండుగను ఆనందోత్సాహాలతో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈద్ మిలాప్ కార్యక్రమాన్ని రాయికోడ్ మండలం విద్యార్థి సంఘం ఉపాధ్యక్షుడు మొహమ్మద్ అతిక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన ముర్తుజా మౌలి సాబ్, యాదుల్ల మౌలి సాబ్, మొహమ్మద్ సెట్, షకీల్, ఇర్ఫాన్, లయిక్, సలీం తదితరులు పాల్గొన్నారు. పవిత్ర రంజాన్ సందర్భంగా గ్రామ ప్రజల మధ్య సౌహార్దాన్ని పెంపొందించేలా ఈద్ మిలాప్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించామని నిర్వాహకులు తెలిపారు.






Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
**RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE**